# క్రైమ్ ది మిర్రర్®

Voice of Anti Corruption

15 ANNIVERSARY

హైదరాబాద్
5-8-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 128

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD







## లక్షకోట్ల ప్రాజెక్టు కుంగిపోవడం

# బాధాకరం

### అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను తీసుకుంటాం

### జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కేబినెట్ ఆమోదించింది

:కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదిక కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. దీనిని అసెంబ్లీలో పెడతామని అన్నారు. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని చెప్పారు. క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు.

- ఊరు, పేరు, అంచనాలు మార్చి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలింది
- ఇది పూర్తి స్వతంత్ర కమిషన్.. అందరి అభిప్రాయాలు తీసుకొని నివేదిక ఇచ్చింది
- కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించాకే ముందుకెళ్తాం
- అసెంబ్లీలో చర్చకు పెడతామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన
- కాళేశ్వరం కోసం అధిక వడ్డీలతో రూ.84వేల కోట్ల అప్పు
- తుమ్మిడిహట్టి నుంచిమేడిగడ్డకు మార్పు
- రాజకీయాలకు తావు లేకుండా విచారణ
- జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్ కేమార్ రెడ్డి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దీనిపై అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు- తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాక భవిష్యత్తు కార్యాచరణతో పాటు- కమిషన్ సూచనలను అమలు చేసేందుకు ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఎవరిపైనా కక్ష సాధింపులు, వ్యక్తిగత ద్వేషం తమ ఉద్దేశం కాదనే అన్ని వివరాలనూ మీడియా ముందు ఉంచామని తెలిపారు. జలవనరుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో దాదాపు రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం మేడిగడ్డ కుంగిపోయే ప్రమాదంలో పడింది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగాన్ని దృష్టిలో పెట్టు-కొని న్యాయ విచారణ కోసం జస్టిస్ పీసీ ఘోష్‌ను నియమించాం.

- మిగతా 2వ పేజీలో

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం

ఇందిరాపార్క్ వద్ద ఎమ్మెల్సీ కవిత దీక్ష

కోర్టు అనుమతి నిరాకరణతో విరమణ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా చేపట్టిన 72 గంటల నిరాహార దీక్షను విరమిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల

2లో

## మరోమారు భారత్‌పై ట్రంప్ అక్కసు

మరిన్ని సుంకాలు విధిస్తానని హెచ్చరిక



2లో

## కాళేశ్వరం అప్పలపై వడ్డీ తగ్గించే అంశం

ప్రాజెక్టు పూర్తి చేస్తే పరిశీలిస్తామన్న కేంద్రం

లోక్‌సభలో ఎంపి చామల ప్రశ్నకు సమాధానం

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేస్తే అప్పులపై వడ్డీ తగ్గించే అంశాన్ని పరిశీలిస్తామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

2లో

## జాగృతి కవిత ఎవరో తెలియదు



నల్లగొండలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం

ఇందిరాభవన్‌గా నామకరణం

ఫోన్ చేసి అభినందించిన సిఎం

కవిత బిసి రిజర్వేషన్ల ధర్నా ఓ జోక్

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్య

**నల్లగొండ, (క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎవరో తనకు తెలియదు అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.



## బిఆర్ఎస్‌కు గువ్వల బాలరాజు రాజీనామా

2లో



2లో

## నడిరోడ్డుపై నరకం

సోమవారం వాన బీభత్సానికి జలమయమైన అమీర్‌పేట ప్రధాన రహదారి

హైదరాబాద్‌లో కుండపోత.. 3 గంటల పాటు కురిసిన వాన

లోతట్టు ప్రాంతాలు, రోడ్లన్నీ జలమయం

స్తంభించిన జనజీవనం... ట్రాఫిక్ చక్రబంధం

వాహన చోదకులకు నరకం

## జనంలోకి వెళ్దాం: కేసీఆర్

- కాంగ్రెస్ అబద్ధాలకు 'కాళేశ్వరం' కమిషన్ ముసుగు తొడిగారన్న కేసీఆర్
- ఏళ్లుగా బీఆర్ఎస్‌పై చేస్తున్న విమర్శలనే నివేదికలో పొందుపరిచారు
- ఎర్రవల్లిలో పార్టీ ముఖ్యనేతలతో భేటీలో కేసీఆర్
- అసెంబ్లీకి హాజరై వాస్తవాలను వివరించే యోచన
- అవసరమైతే సుప్రీంను ఆశ్రయించాలనే భావన
- నేడు తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్న హరీశ్‌రావు

2లో

హైదరాబాద్: కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో అంతర్భాగమైన మేడిగడ్డ బరాజ్‌లో రెండు పియర్స్ కుంగుబాటును సాకుగా చూపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం ప్రాజెక్టు స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరిస్తోందని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్‌రావు మండిపడ్డారు.



## సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలి

ఒక పరిశ్రమ వేస్ట్..మరో పరిశ్రమకు ముడిసరుకు

విజన్, పీపుల్, నేచర్, - టెక్నాలజీలకు ప్రాధాన్యం

అభివృద్ధి సూచికలపై సెం చంద్రబాబు సమీక్ష

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఒక పరిశ్రమలో తయారైన వేస్ట్ మరో పరిశ్రమకు ముడి సరకు అయ్యేలా సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలని సిఎం చంద్రబాబు సూచించారు.

## మాజీ సీఎం, జేఎంఎం వ్యవస్థాపకుడు శిబుసోరేన్ కన్నుమూత

కిడ్నీ వ్యాధికి చికిత్స పొందుతూ.. ఢిల్లీ ఆస్పత్రిలో తుదిశ్వాస

ఆస్పత్రికెళ్లి నివాళులర్పించిన మోదీ

జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరు

'సంతాలీ జాతి గురూజీ'గా గుర్తింపు






## మరోమారు భారత్‌పై
# ట్రంప్ అక్కసు

**వాషింగ్టన్, (క్రైమ్ మిర్రర్):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరోసారి తన ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. ఇటీవల భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధిస్తున్నట్లు- ప్రకటించిన ట్రంప్.. తాజాగా మరిన్ని సుంకాలు విధిస్తానని హెచ్చరించారు. ఇప్పటికే భారత్‌పై విధించిన 25 శాతం ప్రతీకార సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. రష్యా నుంచి భారత్ భారీగా చమురు కొనుగోలు చేస్తోందని, ఆ చమురును మళ్లీ విక్రయిస్తోందన్నారు. బహిరంగ మార్కెట్‌లో చమురు విక్రయించి భారత్ లాభం గడిస్తోందంటూ ఆక్షేపించారు. భారత్ పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేయడం వల్ల రష్యాకు భారీగా ఆర్థిక వనరులు చేకూరుతున్నాయని, అందుకే ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపడం లేదని విమర్శించారు. ఈ మేరకు ఆయన సొంత సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. 'రష్యాతో యుద్ధం వల్ల ఉక్రెయిన్‌లో ఎంత మంది ప్రాణాలు కోల్పోతున్నారో వాళ్లకు అవసరం లేదు. అందుకే భారత్‌పై సుంకాలను మరింత పెంచబోతున్నామని ట్రంప్ పేర్కొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం

కవిత సోమవారం హైదరాబాద్‌లో ప్రకటించారు. ఈ నిరాహార దీక్షకు కోర్టు అనుమతి నిరాకరించిందని చెప్పారు. దీంతో తాను చేపట్టిన ఈ దీక్షను విరమిస్తున్నట్లు- తెలిపారు. కోర్టులను ధిక్కరించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. కోర్టుల పట్ల తనకు గౌరవం ఉందన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పులు ఎత్తి చూపుతూ.. బీసీల తరఫున పోరాటం చేస్తున్నామని చెప్పారు. మేము ఒక్క అడుగు వెనక్కి వేస్తే.. 10 అడుగులు ముందుకు వేస్తామని కవిత చెప్పారు. కోర్టు తీర్పును గౌరవించి ఈ దీక్షను ఇంతటితో ముగిస్తున్నామన్నారు. ఈ పోరాటం ఆగదని.. అనేక రూపాల్లో చేస్తామని ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ధర్నాలతో సాధించేది ఏం లేదన్నారు. మీరు రాష్ట్రపతి వద్దకు వెళ్లండంటూ తెలంగాణ ప్రభుత్వంలోని పెద్దలకు ఆమె సూచించారు. అంతకుముందు ఆమె ఇందిరాపార్క్ వద్ద దీక్షకు దిగారు. తెలంగాణ జాగృతి ఈరోజు చేసే పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత ధర్నాచౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. బీఆర్ అంబేడ్కర్, పులే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు ఆమె నివాళి అర్పించారు. కార్యక్రమానికి పెద్దఎత్తున కార్యకర్తలు, తెలంగాణ జాగృతి శ్రేణులు తరలివచ్చి ఆమెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రతి ఒక్కరికీ రాజ్యాధికారంలో వాటా కావాలి, ఆర్థిక అవకాశాలు రావాలి.

## బిఆర్ఎస్‌కు గువ్వల బాలరాజు రాజీనామా

**మహబూబ్‌నగర్, (క్రైమ్ మిర్రర్):** భారత్ రాష్ట్ర సమితి పార్టీకి పెద్ద షాక్‌గా మాజీ ఎమ్మెల్యే, నాగర్‌కర్నూల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు డా. గువ్వల బాలరాజు రాజీనామా చేశారు. సోమవారం తన పదవులు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు- ప్రకటించారు. ఈ నిర్ణయం సులభం కాదని, ముఖ్యంగా ఐక్యత అవసరమైన ఈ సమయంలో బాధతో తీసుకున్న నిర్ణయమని ఆయన స్పష్టం చేశారు. మన నాయకత్వంలో నేర్చుకున్నాను, ఎదిగాను, సేవ చేసాను. పార్టీ ద్వారా లభించిన గుర్తింపు, గౌరవాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటానని గువ్వల తెలిపారు. అలాగే, నా మిషన్ మాత్రం కొనసాగుతుంది – చివరి వరుసలో ఉన్న వ్యక్తిని నిలబెట్టడం నా లక్ష్యం అని స్పష్టం చేశారు. గువ్వల బలరాజు తన రాజీనామా వెనుక ఎటు–వంటి నిందలు లేవని, కేవలం గౌరవం , కృతజ్ఞతతోనే పార్టీకి వీడ్కోలు చెబుతున్నానని చెప్పారు. 'ఇది బాధతో కూడిన రాజీనామా – కానీ పార్టీ పట్ల నా గౌరవం మారదఅని తుది వాక్యంలో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. ఈనెల 9న గువ్వల బాలరాజు బీజేపీలో చేరనున్నారు.

## మాజీ సీఎం, జేఎంఎం వ్యవస్థాపకుడు
## శిబుసొరేన్ కన్నుమూత

రాంచీ/న్యూఢిల్లీ: గిరిజనుల హక్కుల కోసం, వారి సాధికారత కోసం, ముఖ్యంగా సంతాలీ జాతి అభివృద్ధి కోసం అవిరళ కృషి సల్పిన జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి, జార?ండ్ ముక్తి మోర్చా(జేఎంఎం) పార్టీ వ్యవస్థాపకుడు శిబు సోరేన్ కన్నుమూశారు. 81 ఏళ్ల శిబు.. గత నెల రోజులకు పైగా కిడ్నీ సంబంధిత వ్యాధితో ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం 8.56 గంటల సమయంలో ఆసుపత్రిలోనే ఆయన తుదిశ్వాస విడిచినట్టు డాక్టర్ ఏకే భల్లా ప్రకటించారు. "నెల రోజుల కిందట ఆయనకు గుండెపోటు వచ్చింది. ఆసుపత్రిలో అత్యవసర చికిత్సల విభాగంలో వైద్యం అందించాం. శిబు ప్రాణాలు కాపాడేందుకు అన్ని ప్రయత్నాలు చేశాం. సోమవారం పరిస్థితి విషమించి.. ఆసుపత్రిలో కుటుంబ సభ్యుల సమక్షంలోనే ఆయన తుదిశ్వాస విడిచారు." అని డాక్టర్ భల్లా వివరించారు.

## నడిరోడ్డుపై నరకం

హైదరాబాద్: రాజధానిలో కుండపోత వర్షం బీభత్సం సృష్టించింది. జనజీవనం అతలాకుతలమైంది. సోమవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఏకధాటిగా మూడుగంటల పాటు కురిసిన భారీ వర్షానికి రోడ్లన్నీ చెరువులను తలపించగా, లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధమయ్యాయి. మరోవైపు రోడ్లపై చెట్లు విరిగి పడటంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచి పోయాయి. ట్రాఫిక్ ఇబ్బందులతో జనజీవనం స్తంభించిపోయింది. విద్యాసంస్థలు వదిలే వేళ, ఉద్యోగులు ఇంటిబాట పట్టే సమయం కావడంతో విద్యార్థులు, ఉద్యోగులు ఎక్కడివారక్కడ చిక్కుకుపోయారు. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ముందుకు సాగేందుకు గంటల కొద్దీ సమయం పట్టింది. అనేక ప్రాంతాల్లో భారీ ఎత్తున వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనాలు నీటమునిగాయి. నాలాలు, మ్యాన్‌హోళ్లు పొంగిపొర్లాయి. నగరంలో అత్యధికంగా కుత్బుల్లాపూర్ పరిధిలోని మహదేవపురంలో 15 సెంటీమీటర్లు, బంజారాహిల్స్‌లో 12, యూసుఫ్‌గూడలో 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. మిగతా ప్రాంతాల్లో సగటున ఆరు నుంచి ఏడు సెంటీమీటర్ల వరకు వర్షం కురిసింది.రోడ్లపై నిలిచిన వరద ఏకధాటి వర్షంతో వరద నీరు రోడ్లపై భారీగా చేరింది.

# జాగృతి కవిత ఎవరో తెలియదు

(మొదటి పేజీ తరువాయి)

కవిత బీసీ ధర్నా జోక్ అని ఎద్దేవా చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంతో కొట్లాడుతాం అని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఎమ్మెల్సీ కవిత ధర్నాచౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే వరకు పోరాటం చేస్తా అని కవిత తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. నల్లగొండ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. మినిస్టర్ క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. 'క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశాం. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాకపోవడంతో మొదటి ఏడాది నేను బాధపడ్డాను. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుంటే ఆనందంగా ఉంది. కాంగ్రెస్ పార్టీలో అందరూ సమానమే. నల్లగొండ జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్ట్ లను ఏడాదిలో పూర్తి చేస్తాం' అని మంత్రి చెప్పారు.కేబినెట్‌లో జరగబోయే చర్చపై నేను ముందుగా మాట్లాడను. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ నిందితులు జైలుకు వెళ్తారు. నా ఫోన్ ట్యాప్ కాలేదు. ఎపి తలపెట్టిన బనకచర్ల కట్టనివ్వం. కాళేశ్వరం నివేదికపై కేబినెట్‌లో సమగ్రంగా చర్చిస్తాం. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని అందరికీ తెలుసు, ఇప్పటికే కొందరిపై చర్యలు తీసుకున్నాం. కవిత ఎవరో నాకు తెలియదు. కవిత బీసీ ధర్నా జోక్. బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంతో కొట్లాడుతాం. ఆర్డినెన్సును సాధిస్తాం. నారా లోకేష్‌కు రాజకీయ అవగాహన లేదు. భనకచర్లపై అవసరమైతే కేంద్రంపై కొట్లాడుతాం. బనకచర్ల నిర్మాణాన్ని అడ్డుకుంటాం' అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేడు నల్లగొండ జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. మినిస్టర్ క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశారు. ఆపై యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డికి ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదుపాయాలను, భూమి పూజకు సంబంధించిన వివరాలను సీఎంకు మంత్రి వివరించారు. స్కూల్ నిర్మాణ పనులకు భూమి పూజ, క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాలకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కందూరు జైవీర్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డికి ఫోన్ చేయగా.. స్పీకర్ ఆన్ చేసి మాట్లాడారు. మీరు మరలా సీఎం కావాలని ప్రత్యేక పూజలు చేశా అని సీఎంకు మంత్రి తెలిపారు. అందుకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. ఆపై మిగతా ఎమ్మెల్యేలతో సీఎం మాట్లాడారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. నల్గొండలో 22 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రే–టె–డ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను నిర్మిస్తున్నారు. తెలంగాణ విద్యా రంగంలో యంగ్ ఇండియా ఇంటిగ్రే–టె–డ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా విప్లవాత్మక మార్పు ప్రారంభం కానుంది. పేద ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని, తెలంగాణ విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీ–పడాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు- మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన డిజిటల్ లైబ్రరీలు, స్మార్ట్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్‌లు ఇక్కడ ఉంటాయని చెప్పారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే చారిత్రాత్మక కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని మంత్రి పేర్కొన్నారు.

## లక్షకోట్ల ప్రాజెక్టు కుంగిపోవడం
# బాధాకరం

(మొదటి పేజీ తరువాయి)

ఘోష్ కమిషన్ అందరితో మాట్లాడి ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. ఇందులో రాజకీయ ఆరోపణలు లేవు. ఇది ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు కాదు.. స్వతంత్ర న్యాయ విచారణ కమిషన్ ఇచ్చిన రిపోర్టు. కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణ అవకతవకలు అన్నింటికీ బాధ్యుడు, జవాబుదారీ అప్పటి సీఎం కేసీఆరే అని నివేదికలో పేర్కొన్నారు. నిపుణుల కమిటీ- సూచనలకు కాకుండా సొంత నిర్ణయంతోనే మేడిగడ్డ వద్ద బ్యారేజీని నిర్మించారు. రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఆరోపించారు. కాళేశ్వరం అవకతవకలపై విచారణ చేయిస్తామని మేనిఫెస్టోలో చెప్పామని, కమిషన్ చైర్మన్‌గా వ్యవహరించిన పీసీ ఘోష్ నిబద్ధత ఉన్న వ్యక్తి అని రేవంత్ చెప్పారు. కేసీఆర్, హరీష్ రావు సహా అనేక మందిని ఘోష్ విచారించారని, 16 నెలల విచారణ తరువాత 665 పేజీల నివేదిక ఇచ్చారని సీఎం తెలిపారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని..అలా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలిపోయిందని సీఎం విమర్శించారు. వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రాణహిత చేవెళ్లను ప్రారంభించారని, రీడిజైనింగ్ పేరుతో కేసీఆర్ డిజైన్లను మార్చారని ఆరోపించారు. ప్రాజెక్ట్ నిర్మించిన మూడేళ్ల లోపే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని సీఎం గుర్తు చేశారు. అన్నారం, సుందిళ్లలో కూడా లోపాలున్నాయని రిపోర్ట్ ఇచ్చిందని సీఎం రేవంత్ చెప్పారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, త్వరలోనే అసెంబ్లీకి నివేదికను రిపోర్ట్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అన్ని పార్టీల సూచనలు, అభిప్రాయాలు తీసుకుంటామని సీఎం తెలిపారు. అందరి ఆమోదం మేరకు ఏం చేయాలో నిర్ణయిస్తామని రేవంత్ చెప్పారు. ప్రజాప్రతినిధులకు కమిషన్ నివేదిక ఇస్తామని, అందరూ స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పొచ్చని సీఎం రేవంత్ వెల్లడించారు. ఎవరి పైనా వ్యక్తిగత ద్వేషంతో నిర్ణయాలు తీసుకోవడం లేదని, కమిషన్ రిపోర్ట్‌పై ఎవరు ఏ రకంగా మాట్లాడతారనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.కాళేశ్వరం ప్రాజెక్టు కోసం గత పాలకులు అధిక వడ్డీలతో రూ.84వేల కోట్ల అప్పు తెచ్చారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. క్యాబినెట్ భేటీ- అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులతో కలిసి మీడియాతో ఆయన మాట్లాడారు. రూ.38వేల కోట్లతో తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా.. మేడిగడ్డకు మార్చారని చెప్పారు. భారీగా తెచ్చిన అప్పులతో చేపట్టిన కాళేశ్వరం.. భారత రాష్ట్ర సమితి హయాంలోనే కూలిపోయిందన్నారు. మేడిగడ్డ బ్యారేజ్‌పై న్యాయ విచారణ చేయిస్తామని గతంలోనే హామీ ఇచ్చాం. అధికారంలోకి వచ్చాక జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో న్యాయ విచారణ చేపట్టాం. రాజకీయ అంశాలు జోడించకుండా విచారణ జరపాలని కోరాం. 660 పేజీలతో నివేదికను కమిషన్ నీటిపారుదల శాఖకు ఇచ్చింది. నివేదికను ముగ్గురు అధికారుల కమిటీ- 25 పేజీలతో సంక్షిప్తం చేసింది. 2016లో మేడిగడ్డ ప్రాజెక్టు అగ్రిమెంట్ జరిగింది. 2019లో కాళేశ్వరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. 2023లో మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయింది. బ్యారేజ్ కుంగుబాటు–పై ఎన్‌డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ-) నివేదిక ఇచ్చింది. మేడిగడ్డ నిర్మాణంలో ఎ÷–లానింగ్, డిజైన్‌లో లోపాలున్నాయని తేలింది. మేడిగడ్డతోపాటు- అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులోనూ ఇదే సమస్య ఉందని కమిటీ- వెల్లడించింది. మూడు బ్యారేజీల్లో నీటి నిల్వకు అవకాశం లేదని తెలిపింది. తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవన్న కేసీఆర్ నిర్ణయం నిజాయతీతో కూడింది కాదని జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ- పేర్కొంది. అక్కడ తగినంత నీరు ఉందని అప్పటి కేంద్రమంత్రి ఉమాభారతి చెప్పారు. 70శాతం నికర నీటి లభ్యత ఆధారంగా హైడ్రాలజీ క్లియరెన్స్ ఇచ్చినట్లు- కేంద్రం లేఖ రాసింది. కేంద్రం నిర్ణయాన్ని కాదని నీటి లభ్యత లేదని గత ప్రభుత్వం లేఖ రాసింది. ఆ లేఖ వెనుక దురుద్దేశాలు ఉన్నాయని అర్థం అవుతోంది. కేసీఆర్ వేసిన నిపుణుల కమిటీ- మేడిగడ్డ వద్ద బ్యారేజ్ వద్దని చెప్పింది. ప్రాణహిత మీద బ్యారేజ్ కట్టొచ్చని సూచించింది. నిపుణుల కమిటీ- నివేదికను పక్కనపెట్టి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పణంగా పెట్టి మేడిగడ్డ వద్ద బ్యారేజ్ కట్టాలని నిర్ణయించారు.ప్రాజెక్టుపై అప్పటి క్యాబినెట్ భేటీ–లో చర్చించలేదు. సీఎం నోటిమాట మేరకు కాంట్రాక్టులు ఇచ్చారు. ప్రజాధనం కాంట్రాక్టర్లకు ఇచ్చేందుకు విలువలను రివైజ్ చేశారు. మేడిగడ్డ నిర్మాణంపై అప్పటి నీటిపారుదల మంత్రి నిర్ణయం చట్టబద్ధం కాదు. మేడిగడ్డ నిర్మాణానికి ఇచ్చిన జీవోను క్యాబినెట్ సమావేశంలో పెట్టలేదు.

## కాళేశ్వరం అప్పులపై వడ్డీ తగ్గించే అంశం

రుణాల చెల్లింపు, రీ షెడ్యూల్ మార్పు చేస్తే ఆర్బీఐ నిబంధనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఖాతా స్టాండర్డ్ నుంచి సబ్ స్టాండర్డ్‌కు డౌన్ గ్రేడ్ అవుతుందని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది. తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు లోక్‌సభలో కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయి. ప్రాజెక్టు స్పెషల్ పర్పస్ వెహికల్‌కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ రుణాలు ఇచ్చాయి. పీఎఫ్‌సీ, ఆర్ఈసీ లాంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు.. వివిధ మార్గాల్లో నిధులను సేకరిస్తాయి. వాటికయ్యే ఖర్చుల ఆధారంగా వడ్డీ రేట్లను నిర్ణయిస్తారు. ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్ఈసీ పొడిగించింది.

## సర్క్యులర్ ఎకానమీకి
# నాంది పలకాలి

అత్యుత్తమ సాంకేతికతను పాలనకు అనుసంధానించి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఉత్పత్తులకు విలువ జోడింపు కీలకమన్న సీఎం.. దాని ద్వారానే రాష్ట్ర స్థూల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. విజన్, పీపుల్, నేచర్, –టెక్నాలజీలకు ప్రాధాన్యమిస్తూ చేసే పాలనతో అత్యుత్తమ ఫలితాలు వస్తాయని సీఎం చంద్రబాబు అన్నారు. నాణ్యమైన జీవన ప్రమాణాలను సాధించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, అభివృద్ధి సూచికలపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ఆర్థికాభివృద్ధితో పాటు రాష్ట్రంలోని ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాలు ముఖ్యమని సీఎం అన్నారు. కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని పథకాలు, కార్యక్రమాలు రూపొందించాలని.. కనీస అవసరాలు అందించాలని దిశానిర్దేశం చేశారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో తలసరి ఆదాయం రూ.3,47,871 సాధించాలని, దానికి అనుగుణంగా 2029 నాటికి రూ. 5.42 లక్షలు తలసరి ఆదాయం లక్ష్యంగా పెట్టు–కోవాలన్నారు. ప్రభుత్వ శాఖలు ఆయా రంగాల్లో ముందస్తు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక లక్ష్యాలకు అనుగుణంగా విజన్ ఉండాలన్నారు.

## జనంలోకి వెళ్దాం: కేసీఆర్

గతంలో ప్రతిపక్ష పార్టీగా, నేడు అధికార పార్టీగా కాంగ్రెస్ వల్లెవేస్తూ వస్తున్న అబద్ధాలకు పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ముసుగు వేసి బీఆర్ఎస్‌పై బురద చల్లే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అబ ద్ధాలను అసెంబ్లీతోపాటు ప్రజాక్షేత్రంలోనూ ఎండగట్టాలని పార్టీ నేతలను ఆదేశించారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎర్రవల్లి నివాసంలో కొన్ని రోజులుగా పార్టీ కీలక నేతలు కె. తారక రామారావు, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డితో వరుస భేటీలు జరుపుతున్న కేసీఆర్.. సోమవారం కూడా వారితో సుదీర్ఘంగా సమావేశమయ్యారు. బీజేపీ ప్రేరేపిత జాతీయ డ్యామ్‌ల భద్రత ప్రాధికార సంస్థ (ఎన్డీఎస్ఏ)ను అడ్డుపెట్టుకొని తయారు చేయించిన నివేదికపై ప్రజలకు వాస్తవాలు వివరించాలని కేసీఆర్ ఆదేశించినట్లు బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీ ఉభయ సభల్లో ప్రవేశపెట్టి చర్చిస్తామని సీఎం రేవంత్ చేసిన ప్రకటనపై ఈ భేటీలో కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేసినట్లు తెలిసింది. గతంలో అధికారపక్షంగా రాష్ట్రంలో సాగునీటి రంగం స్థితిగతులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో ప్రజలకు వివరించినట్లుగానే కమిషన్ విచారణ నివేదికపైనా స్పందించాలని కేసీఆర్ అభిప్రాయపడ్డట్లు తెలియవచ్చింది. ఈ అంశంపై తానే అసెంబ్లీకి స్వయంగా హాజరై వాస్తవాలను ప్రజల ముందు పెట్టాలనే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు సమాచారం. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఏ తప్పూ చేయనందునే పీసీ ఘోష్ కమిషన్ విచారణకు తనతోపాటు హరీశ్‌రావు హాజరై వివరణ ఇచ్చిన విషయాన్ని కేసీఆర్ ఈ సందర్భంగా ప్రస్తావించారని... అదే రీతిలో అసెంబ్లీ వేదికగా కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం చేసిన విమర్శలు, ఆరోపణలను తిప్పికొట్టాలని ఆయన భావిస్తున్నట్లు తెలిసింది. అసెంబ్లీ సమావేశాల అనంతరం ప్రభుత్వం వ్యవహరించే తీరునుబట్టి అవసరమైతే సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలోని బీజేపీతో కుమ్మక్కై కక్షపూరిత చర్యలకు పాల్పడితే అనుసరించాల్సిన వ్యూహంపైనా కేసీఆర్ ఈ భేటీలో చర్చించినట్లు తెలియవచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలో ఎంచుకున్న అంశాలను మాత్రమే కేబినెట్‌లో ప్రభుత్వం చర్చించినట్లు బీఆర్ఎస్ అభిప్రాయపడుతోంది. సోమవారం కేబినెట్‌లో చర్చించిన కమిషన్ సంక్షిప్త నోట్‌లోని అంశాలను పార్టీ నేతలకు వివరించి ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో పార్టీ ముఖ్య నేతలకు కమిషన్ నివేదికలోని డొల్లతనాన్ని, రేవంత్ సర్కారు కుట్రలను ప్రజలకు విడమర్చి చెప్పాలని హరీశ్‌రావును కేసీఆర్ ఆదేశించినట్లు తెలిసింది.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కోమటిరెడ్డి

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** మండలంలోని అజ్జిలాపురం గ్రామ తాజా మాజీ సర్పంచ్ దండేకార్ అనసూర్యఅంజయ్యల మనవడి పుట్టినరోజుకు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు. మాల్ లోని ఎస్వీఆర్ గార్డెన్ లో బాలుడితో కేక్ కట్ చేయించి ఆశీర్వదించారు. అనంతరం స్థానిక పార్టీ నాయకులతో, కార్యకర్తలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## నూతన గృహప్రవేశానికి హాజరైన టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్ పల్లి, ఆగస్ట్ 04 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి డివిజన్ లో కాంగ్రెస్ నాయకుడు ఎల్ రాజా నూతన గృహప్రవేశానికి టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య, గంధం రాజు, కొప్పి శెట్టి దినేష్, రమేష్, శివా చౌదరి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## బొల్లు నర్సమ్మ పార్థివ దేహానికి నివాళులు

### నివాళులర్పించిన మాలమహానాడు నాయకులు



మునుగోడు ఆగస్టు 04 క్రైమ్ మిర్రర్: మునుగోడు మండల పరిధిలోని రావిగూడెం గ్రామానికి చెందిన ,మునుగోడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఫార్మసిస్ట్ బొల్లు యాదగిరి మాతృమూర్తి బొల్లు నర్సమ్మ అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందారు..మాలమహానాడు నాయకులు,ఆస్పత్రి సిబ్బంది బొల్లు నర్సమ్మ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంకు లింగయ్య,మహేశ్వరం శంకరయ్య,ఇండ్ల నాగరాజు, సంకు హరి, పెరుమాళ్ల ప్రమోద్ కుమార్, బొళ్ళు సైదులు,బెల్లం బాలశివరాజు, బొళ్ళు రామలింగయ్య, పంబాల సునిల్, సంకు శంకర్, బొల్లు శ్రీశైలం మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.

## లార్డ్స్ పాఠశాలలో సృజనాత్మకత, ఆచరణ సామర్థ్యాన్ని పెంచే విధంగా విద్యా బోధన




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్లో విద్యా విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును ఉద్దేశించి పాఠశాల చైర్మన్ సిద్దల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆచరణ సామర్థ్యాన్ని పెంచే విధంగా విద్యా ప్రమాణాలకు అనుగుణంగా విద్యార్థులకు విద్యను అందించి వారి బంగారు భవిష్యత్తుకు మార్గదర్శనం చేయడమే మా లార్డ్స్ విద్యాసంస్థల ప్రథమ ఉద్దేశమని ఇందుకుగాను సహకరిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. లార్డ్స్ పాఠశాలలో అత్యుత్తమ విద్యను అందిస్తున్నందుకు ఈ సదస్సుకు హాజరైన పేరెంట్స్ పాఠశాల యజమాన్యాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ భానురు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహీంద్రా యూనివర్సిటీలో ఘనంగా స్నాతకోత్సవం

## 950 మందికి డిగ్రీలు ప్రదానం

**కూకట్ పల్లి, ఆగస్టు 04 (క్రైమ్ మిర్రర్) :**
హైదరాబాద్‌లోని మహీంద్రా యూనివర్సిటీలో నాలుగో వార్షిక స్నాతకోత్సవం బహదూర్‌పల్లిలోని క్యాంపస్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన 950 మంది విద్యార్థులు డిగ్రీలు అందుకున్నారు. ఇందులో 13 మంది పీహెచ్‌డీ స్కాలర్‌లు కూడా ఉన్నారు. ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, లా, విద్య విభాగాల నుంచి గ్రాడ్యుయేట్ అయిన విద్యార్థులకు ఈ డిగ్రీలను ప్రదానం చేశారు.




**ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్:**
ఈ వేడుకలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 21 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ అందజేశారు. ముఖ్యంగా, కంప్యూటర్ ఎయిడెడ్ స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ విభాగంలో శరత్ చంద్ర 10.0 సీజీపీఏతో, అలాగే ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజనీరింగ్ విభాగంలో సోడాదశి రాహుల్ 9.82 సీజీపీఏతో బంగారు పతకాలు సాధించి సత్తా చాటారు. ఈ ఏడాది ఎంబీఏ, ఎల్.ఎల్.బి, ఎం.ఏ, బీటెక్ నానోటెక్నాలజీ కోర్సులకు ఇది మొదటి స్నాతకోత్సవం కావడం విశేషం.

**దిగ్గజాల సమక్షంలో స్నాతకోత్సవం:**
ఈ కార్యక్రమానికి మహీంద్రా గ్రూప్ చైర్మన్, మహీంద్రా యూనివర్సిటీ ఛాన్సలర్ ఆనంద్ మహీంద్రా అధ్యక్షత వహించాగా.. డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ కో-చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జి.వి. ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టెక్ మహీంద్రా సీఈఓ %ు% ఎండీ మోహిత్ జోషి గౌరవ అతిథిగా విచ్చేశారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ యాజులు మెదురి, అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన వైస్ ఛాన్సలర్ యాజులు



మెదురి, విద్యార్థులు తమ రంగాల్లో అర్థవంతమైన కృషి చేసేలా తీర్చిదిద్దడమే యూనివర్సిటీ లక్ష్యమని తెలిపారు. అలాగే, గత విద్యా సంవత్సరంలో యూనివర్సిటీ సాధించిన విజయాలను కూడా వివరించారు.

**భవిష్యత్తుపై ప్రముఖుల సందేశం:**
ముఖ్య అతిథి జి.వి. ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థులు నిరంతరం నేర్చుకోవాలని, సహకారంతో పని చేస్తూ కొత్త ఆలోచనలకు స్వాగతం పలకాలని సూచించారు. సవాళ్లను ఎదుర్కొనేందుకు అనుభవం, పరిశోధన ఎంత ముఖ్యమో ఆయన వివరించారు. ఛాన్సలర్ ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ, మెరుగైన ప్రపంచాన్ని నిర్మించే ప్రపంచ పౌరులను తయారు చేయడమే తమ విశ్వవిద్యాలయం లక్ష్యమని చెప్పారు. సుస్థిరమైన, సమ్మిళిత వ్యవస్థలను రూపొందించడానికి విద్యార్థులు తమ విజ్ఞానాన్ని ఉపయోగించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తును తీర్చిదిద్దడంలో బాధ్యత, నమ్మకం, చర్య ప్రాముఖ్యత గురించి ఆయన వివరించారు. గౌరవ అతిథి మోహిత్ జోషి మాట్లాడుతూ, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యావిధానాన్ని రూపొందించడంలో మహీంద్రా యూనివర్సిటీ ముందుందని ప్రశంసించారు. ఇండస్ట్రీ-అకాడెమియా సహకారం ద్వారా విద్యార్థులను భవిష్యత్ అవసరాలకు సిద్ధం చేయాలని ఆయన అన్నారు.

## విద్యతోనే ఉన్నత స్థానాలు సాధించవచ్చు

### విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదవాలి: సుధీర్



**కోదాడ ఆగస్టు 04 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: విద్యార్థులు జీవితంలో తమ రియల్ హీరోలైన తల్లిదండ్రులు, టీచర్లు, దేశ క్షేమం కోసం కృషి చేసే సైనికులు, రైతులను ఆదర్శంగా తీసుకోవాలని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, సైకాలజిస్ట్ సుధీర్ సంద్ర అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఎన్ ఆర్ ఎస్ కాలేజీ లో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ , పేరెంట్స్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మానవ జీవితంలోనే విద్య తోనే ఉన్నత స్థానాలు, మర్యాద, గౌరవం లభిస్తాయన్నారు. విద్యార్థులు ఇంటర్మీడియట్ నుండి 6 సంవత్సరాల పాటు కష్టపడితే వారి జీవిత గమనం సాఫీగా సాగుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ స్థాయిలో విద్యార్థులు ఆకర్షణలకు లోను కాకుండా, ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాన్ని సాధించేందుకు కష్టపడాలని కోరారు. తమ పిల్లల బాగు కోసం తల్లిదండ్రులు కష్టపడతారని, వారి కష్టాన్ని గమనించి భవిష్యత్తులో వారికి కష్టాలు లేకుండా పిల్లలు చదువుకోవాలన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువున్నప్పుడే వారు మంచి ఫలితాలు సాధిస్తారని, విద్యార్థులు చదువును భారంగా కాకుండా ఇష్టంగా మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాలేజీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి మాట్లాడుతూ తమ కాలేజీ లో విద్యార్థులకు చదువు పై ఇష్టాన్ని పెంచే విధంగా విద్యా బోధన చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కాలేజీలో నిర్వహించిన పరీక్షలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ జీ. వీ, అకడమిక్ డైరెక్టర్ మైనం రామయ్య, పలువురు అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## బండ్లగూడ కార్పొరేషన్‌లో చేయూత పెన్షన్ కోసం ఫేస్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ ద్వారా నమోదు

### కార్పొరేషన్ కమీషనర్ బి. శరత్‌చంద్ర

గండిపేట్(క్రైం మిర్రర్): కమీషనర్ అండ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పోస్టు ఆఫీస్‌లలో ఫేస్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ ద్వారా చేయూత పెన్షన్‌ల పంపిణీ ప్రక్రియను సోమవారం నిర్వహించారు. కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర ఈ పక్రియను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు అందజేశారు. హైదర్షాకోట్, బండ్లగూడ, కిస్మత్‌పూర్‌లలోని పోస్టు ఆఫీస్‌లలో ఫేస్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ ద్వారా పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా పెన్షన్ పంపిణీ జరుగుతుందన్నారు. వీలైనంత త్వరగా ఫేస్ రికగ్నిషన్ ప్రక్రియను పూర్తి చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డి.చంద్రశేఖర్, డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఆర్వో కె.శివకుమార్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.





## కేంద్రమంత్రికి సమస్యలను వివరించిన కొలను శంకర్ రెడ్డి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) బడంగ్పేట్, మీర్పేట్, జల్పల్లి మున్సిపల్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో నెలకొన్న సమస్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి వివరించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు కొలను శంకర్ రెడ్డి. ఈ ప్రాంతాలలో సరైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజల ఇబ్బందులు పడుతున్నారని, అంతేకాకుండా ప్రభుత్వ పథకాలపై ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని ఈ విషయాలన్నిటిని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారని కొలను శంకర్ రెడ్డి తెలిపారు.

## ఎడిటోరియల్

# సకాలంలో ఐసీజే హితవు

విజయం గ్యారెంటీగా దక్కుతుందంటేనే పోరాడాలన్న దృక్పథం ఉంటే ఈ ప్రపంచం ఇంతగా మారేది కాదు. ప్రగతి బాటన పయనించేది కాదు. యుద్ధాల్లో గెలిచేవీ ఉంటాయి, ఓటమికి తలవంచేవీ ఉంటాయి... పోరు మాత్రం ఆగొద్దని పసిఫిక్ మహాసముద్ర మారుమూల ప్రాంతంలో 300 ద్వీప సమూహాలతో కూడిన ఒక చిన్న దేశం ఫిజీలో సంకల్పం చెప్పుకున్న 27 మంది విశ్వ విద్యాలయ విద్యార్థులు రాజేసిన ఉద్యమం అంతర్జాతీయ న్యాయస్థానం(ఐసీజే) ఎన్నదగ్గ తీర్పు నివ్వటానికి దోహదపడింది. వాతావరణ మార్పుల వల్ల కలిగే దుష్ఫలితాల నివారణ బాధ్యత అన్ని దేశాలకూ ఉంటుందనీ, ఈ ధరిత్రిని పరిరక్షించటం సకల దేశాల చట్టబద్ధ కర్తవ్యమనీ ఐసీజే వెలు వరించిన ఈ తీర్పు అందరినీ ఆలోచింపజేస్తోంది. తమ తమ దేశాల న్యాయస్థానాలనే బేఖాతరు చేస్తున్న ఏలికలు తామర తంపరగా పెరిగిన వర్తమానంలో, ఒక అంతర్జాతీయ న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ఏ దేశమైనా పట్టించుకుంటుందని, అమలు చేస్తుందని భావించటం దురాశే కావొచ్చు. ఆ తీర్పు కేవలం సలహా పూర్వకమైనదే. కానీ బాధ్యతా రహితంగా వాతావరణానికి చేటు తెచ్చే



నిర్ణయాలు తీసుకుంటూ భూగోళపు మనుగడకే ముప్పు తెస్తున్న దేశాలపై నైతిక ఒత్తిడికి అది దోహద పడుతుంది. వాతావరణ మార్పుల కారణంగా ప్రమాదపుటంచుల్లో జీవనం సాగి స్తున్న ద్వీపకల్ప దేశాల గోడు ప్రపంచమంతా వినటానికీ, పర్యావరణ ఉద్యమకారుల ఆందోళనల వెనకున్న వాస్తవ స్థితిగతుల్ని ప్రజానీకం అర్థం చేసుకోవటానికీ అది తోడ్పడుతుంది. ఈకృషిలో పాలుపంచుకున్న వన్నీ ద్వీపకల్ప దేశాలు. భూతాపోన్నతి హెచ్చితే సముద్ర మట్టాలు పెరిగి ముందుగా మునిగే పసిఫిక్ మహాసముద్ర ప్రాంతానివి. భూగోళాన్ని 2050 కల్లా ఉద్గారాల రహితంగా మార్చాలన్న సంకల్పంతో 2015లో కుదిరిన ప్యారిస్ ఒడంబడికను అమెరికా బేఖాతరు చేస్తోంది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన తొలి ఏలుబడిలో ఒకసారి దీన్నుంచి బయటకొస్తున్నట్టు ప్రకటించగా, అటుతర్వాత వచ్చిన జో బైడెన్ ప్రభుత్వం మళ్లీ చేరింది. రెండోసారి వచ్చాక ట్రంప్ మళ్లీ ఒడంబడిక నుంచి నిష్క్రమించారు. బయటకు పోలేదన్న మాటేగానీ... ఒడంబడికపై సంతకాలు చేసిన ఇతర సంపన్న దేశాలు సైతం దాన్ని నీరుగార్చే విధంగానే ప్రవర్తిస్తున్నాయి. ఒడంబడిక నిర్దేశించిన లక్ష్యాలు ఉన్నతమైనవి. వాటిని చిత్తశుద్ధితో అమలుచేస్తే భూగోళం సురక్షితంగా ఉంటుంది. భూతాపంలో పెరుగుదలను 1.5 డిగ్రీల సెల్సియస్‌కే పరిమితం చేయాలని, 2050%-%100 మధ్య అన్ని దేశాలూ శిలాజ ఇంధనాల ప్రమేయం లేని ఆర్థిక వ్యవస్థల రూపకల్పనకు దోహదపడాలని ఒడంబడిక నిర్దేశిస్తోంది. ఉద్గారాల తగ్గింపు అంశంలో ఏ దేశం కార్యాచరణ ఏ విధంగా ఉన్నదో ప్రతి అయిదేళ్లకూ సమీక్షించాలని సూచించింది. ఆర్థిక స్తోమత అంతగా లేని దేశాలకు సంపన్న రాజ్యాలు చేయూతనివ్వాలని, హరిత ఇంధన సాంకేతికతలను చవగ్గా అందించాలని కూడా కోరింది. ఏం చేయాలో చెప్పిన ప్యారిస్ శిఖరాగ్ర సదస్సు ఎలా చేయాలో చెప్పలేదు. నిర్దిష్టమైన చర్యలకు కట్టుబడి ఉంటామని సంతకాలు చేసిన దేశాలు విఫలమైన పక్షంలో తీసుకోదగిన చర్యలేమిటో ప్రకటించలేదు. అందుకే ఆ ఒడంబడిక అమలు నత్తనడక నడుస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఐసీజే తీర్పు ప్రపంచ పౌరులందరిలో ఆలోచన రేకెత్తించి, తమ తమ దేశాల ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావటానికి తోడ్పడుతుంది. ఎవరికీ పట్టని, ఎవరూ పరిగణనలోకి తీసుకోని ఈ సమస్య తీవ్రతను చాటడానికి తొలుత ఫిజీలోని దక్షిణ పసిఫిక్ విశ్వవిద్యాలయ విద్యార్థులు నడుం బిగించారు. ఒక తరగతి గదిలో చర్చగా మొదలైన ఈ అంశం వాతావరణ మార్పులపై పోరాడే పసిఫిక్ ఐలాండ్ స్టూడెంట్స్ ఫైటింగ్ క్లైమేట్ ఛేంజ్ (పీఐఎస్ఎఫ్‌సీసీ) అనే సంస్థ ఆవిర్భావానికి 2019లో అంకురార్పణ చేసింది.

ఈ సంస్థ పసి ఫిక్ ద్వీపకల్ప దేశాలను ఒప్పించటంతోపాటు అలాంటి ప్రమాదం పొంచివుండే మరికొన్ని దేశాలు కూడా కలిసివచ్చేలా చేసింది. ద్వీపకల్ప దేశం వనౌతు ఇందుకు చొరవచూపింది. చూస్తుండగానే యూరప్, ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలు సైతం ఇందులో భాగస్వామ్యం తీసుకున్నాయి. వివిధ దేశాలతో మూడు రౌండ్ల చర్చల తర్వాత ఐక్యరాజ్యసమితిలో ప్రవేశపెట్టే తీర్మా నంపై 105 దేశాలు సంతకం చేశాయి. ఐసీజే అభిప్రాయాన్ని కోరుతూ 2023 మార్చిలో ప్రవేశ పెట్టిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందటం, అది ఐసీజేకు చేరటం జరిగిపోయింది. నిజానికి ఒడంబడిక కుదిరేనాటికి వాతావరణ మార్పుల వల్ల పొంచివున్న ముప్పు గురించిన ప్రత్యక్షానుభవం ఈ స్థాయిలో లేదు. ఈ పదేళ్లలో ధనిక, బీద దేశాల తారతమ్యం లేకుండా అన్నిచోట్లా ప్రకృతి విపత్తులు విరుచుకుపడ్డాయి. లక్షలమంది ప్రాణాలు తీస్తున్నాయి. రుతువులు పూర్తిగా గతి తప్పాయి. ఏదోమూల అతివృష్టి, అనావృష్టి రివాజుగా మారాయి. తీవ్ర వాతావరణ మార్పుల వల్ల అంటురోగాల వ్యాప్తితోపాటు మానసిక వ్యాధులు సైతం పుట్టుకొస్తున్నాయని శాస్త్రవేత్తలు ఇటీవలే నిర్ధారించారు. కానీ సంపన్న దేశాల నిర్లక్ష్యం ఎలావుందో చెప్పుకోవటానికి నిరుడు అజర్‌బైజాన్ రాజధాని బాకూ నగరంలో జరిగిన 'కాప్%-%29' సదస్సే నిదర్శనం. ప్యారిస్ ఒడంబడికతో పడే ఆర్థిక భారాన్ని ఎలా సర్దుబాటు చేయాలన్న అంశంపై జరిగిన ఆ సదస్సుకు దాదాపు సంపన్న దేశాలన్నీ ముఖం చాటేశాయి.



# దౌత్యమంటే మోదీ ఒక్కరే కాదు!

దౌత్యమంటే మోదీ ఒక్కరే కాదు! ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రదాడి యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆ సమయంలో దేశమంతా ఏకతాటిపైకి వచ్చింది. కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా ఒకే గొంతుకై అమరవీరుల కుటుంబాలకు సంఘీభావం ప్రకటించడం, దేశ సరిహద్దుల్లో పోరాడుతున్న సైనికులకు మద్దతుగా నిలవడం మన దేశ స్ఫూర్తిని చాటిచెప్పింది. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రదాడి యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆ సమయంలో దేశమంతా ఏకతాటిపైకి వచ్చింది. కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా ఒకే గొంతుకై అమరవీరుల కుటుంబాలకు సంఘీభావం ప్రకటించడం, దేశ సరిహద్దుల్లో పోరాడుతున్న సైనికులకు మద్దతుగా నిలవడం మన దేశ స్ఫూర్తిని చాటిచెప్పింది. వెనువెంటనే కేంద్రంలోని మోదీ సర్కారు ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టడంతో ఇక పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం పీచమణచడం ఖాయమని అంతా సంబురపడ్డారు. కానీ, నాలుగు రోజులు గడిచాయో లేదో 'యుద్ధం ముగిసింది' అని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పిడుగు లాంటి వార్త చెప్పారు. యుద్ధం జరిగినన్ని రోజులు భారత్‌దే పైచెయ్యిగా ఉన్నప్పటికీ, ఇలా ఆకస్మాత్తుగా వెనుకడుగు వేయడాన్ని ఏ ఒక్కరూ జీర్ణించుకోలేకపోయారు. రెండు దేశాలు యుద్ధం చేస్తున్నప్పుడు అమెరికా లాంటి అగ్రరాజ్యం కలగజేసుకొని పోరును ఆపడం సబబేనని నేను కూడా మొదట భావించాను. మనది శాంతికాముక దేశం కదా! దేశ ప్రజలు కూడా ఆ తర్వాత కాల్పుల విరమణను స్వాగతించారు. కానీ, 'యుద్ధాన్ని ఆపకపోతే వాణిజ్యం సంబంధాలను తెంచుకుంటానని చెప్పడంతోనే పాక్, భారత్‌లు దారికొచ్చాయి' అని రెండు రోజుల తర్వాత ట్రంప్ చేసిన మరో ట్వీట్‌ను చూసి నిశ్చేష్టుడినయ్యాను. 'స్టాప్ వార్ నో ట్రేడ్' అని చెప్పి రెండు దేశాల మధ్య అణుయుద్ధాన్ని ఆపానని ట్రంప్ చెప్పడం బాధాకరం. అందుకు బదులుగా 'స్టాప్ వార్ నో టెర్రర్' అని చెప్పి యుద్ధాన్ని ఆపితే మన దేశానికే కాదు, యావత్ ప్రపంచానికి మంచి సందేశం ఇచ్చినట్టు ఉండేదని నాతోపాటు యావత్ భారత్ ఆనాడు భావించింది. దేశ సరిహద్దులో జరిగిన పోరులో గెలిచిన భారత్.. ఈ విషయంలో ఓడిపోవడానికి మోదీ సర్కారు దౌత్యపరమైన వైఫల్యమే ప్రధాన కారణం. ఇంగ్లండ్-భారత్ మధ్య జరుగుతున్న టెస్టు సిరీస్‌ను మనమంతా ఎంతో ఆసక్తిగా చూస్తున్నాం. నాలుగో టెస్టును అందరూ చూసే ఉంటారు. ఆ టెస్టు మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ భారీ లీడ్ తీసుకున్నది. భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన భారత్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. సున్నా పరుగులకే కీలకమైన రెండు వికెట్లు కోల్పోయింది.కానీ, పట్టు వదలని భారత బ్యాటర్లు క్రీజులో నిలిచి ఇంగ్లండ్ స్కోరును దాటేశారు. ఇంగ్లండ్ కెప్టెన్ డ్రాకు అంగీకరించినా భారత బ్యాటర్లు ససేమిరా అన్నారు. జడేజా, వాషింగ్టన్ సుందర్ సెంచరీలు చేశారు. మరో రోజు ఉండి ఉంటే భారత్ గెలిచేదే. అయితే, ఈ మ్యాచ్ గెలిపించేందుకు భారత కెప్టెన్‌కు సమయం లేకుండాపోయింది. కానీ, పాక్‌తో పోరులో గెలిచేందుకు మన ప్రధాని మోదీ వద్ద ఎంతో సమయం ఉండే. అయినా అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గి ఆయన ఈ పోరు నుంచి తప్పుకొన్నారు. రెండు దేశాల మధ్య యుద్ధాన్ని ఎవరో ఒకరు మధ్యవర్తిత్వం వహించి ఆపడం తప్పు కాకపోవచ్చు. కానీ, ట్రంప్ చేసింది వేరు. ఆయన మన సార్వభౌమాధికారంలో జోక్యం చేసుకున్నారు. మన దేశం తరఫున ఆయన నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు, యుద్ధాన్ని తానే ఆపానని పదేపదే ప్రకటించారు. అయినా ప్రధాని మోదీ ఆయన వ్యాఖ్యలను ఖండించలేదు. మన దేశ సార్వభౌమాధికారం దృష్ట్యా ఇది ఏ మాత్రం సముచితం కాదు.పాకిస్థాన్ ఒక విఫల దేశం. వారి రాజకీయ, మిలటరీ నాయకత్వాలు రెండూ అవినీతిమయమే. తమ దేశ ప్రజల అభ్యున్నతి కోసం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలనే ఉద్దేశం, ఆసక్తి కూడా వారికి లేవు. వారిని ఎప్పుడు పేదరికంలోనే ఉంచాలన్నది అక్కడి పాలకుల భావన. వారి ఆర్థిక, మౌలిక వసతుల గణాంకాలను చూస్తే ఈ విషయం మనకు అవగతమవుతుంది. సింధూ జలాలను నిలిపివేయడమనేది అక్కడి నాయకత్వాన్ని పెద్దగా ప్రభావితం చేయకపోవచ్చు. కాబట్టి, మన దేశాన్ని ఇబ్బంది పెట్టడానికి కశ్మీర్‌ను అడ్డుపెట్టుకొని పాకిస్థాన్ మొదటినుంచి రాజకీయాలు చేస్తున్నది. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాక్‌కు సింధూ జలాలను నిలిపివేసినట్టు కేంద్ర ప్రభుత్వం గొప్పగా చెప్తున్నది. కానీ, కశ్మీర్‌లో మౌలిక వసతుల కల్పన, దాని అభివృద్ధి పట్ల కేంద్రంలోని అన్ని ప్రభుత్వాలు ఎంతో కొంత కృషి చేశాయి. ప్రధానంగా ఎకనామిక్, ఫైనాన్షియల్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కనెక్ట్ జరిగాయి. కానీ, ఎమోషనల్ కనెక్ట్ ఆశించినంతగా జరగలేదు. ఈ మౌలిక సదుపాయాల కారణంగా దేశంలోని నలుమూలల నుంచి వేలాది మంది పర్యాటకులు కశ్మీర్‌ను సందర్శిస్తున్నారు. అది సంతోషమే. కానీ, కశ్మీర్ నుంచి ఎంత మంది బయటకు వస్తున్నారు? ఉన్నత చదువుల కోసం గాని, ఉద్యోగ అవకాశాల కోసం గాని, వ్యాపార సంబంధాల కోసం గాని ఎంత మంది బయటకు వస్తున్నారు? తమ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఎంతమంది భావిస్తున్నారు? అంటే సమాధానం చెప్పడం కష్టం. కశ్మీర్ పండిట్లకు వివిధ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం మంచిదే. అలాగే మిగతా వర్గాలకూ ఇదే విధంగా అవకాశం కల్పిస్తే కశ్మీరీలు దేశంలోని ఇతర ప్రజలతో మమేకమవుతారు. కశ్మీర్‌ను ప్రగతిపథంలోకి నడిపిస్తే స్థానికుల్లో తమ ప్రాంతం పట్ల ఆ భావన కలుగుతుందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.కేంద్రానికి తెలంగాణ రాష్ట్రం 100 రూపాయలు పన్నులుగా కడితే, 40 రూపాయలు మాత్రమే తిరిగి వస్తున్నాయి. మిగిలిన 60 రూపాయలను కశ్మీర్ లాంటి సమస్యాత్మక ప్రాంతాల్లో లా అండ్ ఆర్డర్‌ను నియంత్రించేందుకు కేంద్రం మళ్లిస్తున్నది. అదే ఆ ప్రాంతంలో మౌలిక వసతులను పెంచితే, ఒక ఫార్ములా ప్రకారం ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే, అక్కడి వారిలో 'ఇది మన ప్రాంతం' అనే భావన పెంపొందుతుంది. ఆ ప్రాంతంలో దేశ భక్తి పెరుగుతుంది. అప్పుడు శాంతిభద్రతల కోసం ఇంత భారీగా ఖర్చు చేయాల్సిన అవసరం ఉండదు.

2014లో స్వరాష్ట్రంగా ఏర్పడినప్పుడు తెలంగాణ కూడా వెనుకబడిన ప్రాంతమే. కరువుతో అల్లాడుతున్నది. నిరుద్యోగం తాండవిస్తున్నది. కరెంటు లేదు. పరిశ్రమలు లేవు. వ్యవసాయ రంగం కుంటుపడింది. రైతుల ఆత్మహత్యలు. ఏ రంగంలో చూసినా మౌలిక సదుపాయాలే లేవు. కశ్మీర్ లాగానే నిరుద్యోగ యువకులు ఇక్కడి తీవ్రవాదం వైపు ఆకర్షితులయ్యారు. తీవ్రవాద సమస్య ఎక్కువైంది. తొలి ముఖ్యమంత్రిగా పాలనా పగ్గాలు చేపట్టిన కేసీఆర్‌కు సమస్యలే స్వాగతం పలికాయి. అలాంటి దుర్భర పరిస్థితుల్లోనూ ఒక విజన్, ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లిన కేసీఆర్.. తెలంగాణ రూపురేఖలను సమూలంగా మార్చేశారు. ఎన్నో సంస్కరణలను ప్రవేశపెట్టి తొమ్మిదిన్నరేండ్లలోనే కొత్త రాష్ట్రాన్ని దేశ పటంలో సగర్వంగా నిలిపారు. 'కేసీఆర్ ఫార్ములా'తోనే ఈ అద్భుతం సాధ్యమైంది.ఎన్నో అత్యద్భుతాలను ఆవిష్కరించిన కేసీఆర్ ఫార్ములాను జమ్మూకశ్మీర్‌లోనూ అమలు చేయాల్సిన అవసరం ఉన్నది. మీకు ఒకవేళ 'కేసీఆర్ ఫార్ములా' అని పిలవడం ఇష్టం లేకపోతే, 'తెలంగాణ ఫార్ములా' అని పిలవండి. అందుకు ఏ మాత్రం అభ్యంతరం లేదు. కేసీఆర్ ఫార్ములా మూలంగా కశ్మీర్ ప్రగతిపథంలో దూసుకెళ్లి, తద్వారా ఉగ్రవాద సమస్య సమసిపోయి, ఆ ప్రాంతంలో సరిహద్దు భద్రత కోసం ఖర్చు చేసే భారీ నిధులతో ఈ దేశం అభివృద్ధి చెందితే చాలు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతుందని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రకటించింది. అయితే, ఆపరేషన్ సిందూర్ సమయంలో మన మిలటరీకి సంబంధించి పలు లోపాలు బయటపడ్డాయి. ఈ నేపథ్యంలో దేశ శ్రేయస్సు దృష్ట్యా ఎక్కడా, ఏ లోటు లేకుండా సైన్యాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నది. అందుకు అవసరమైన నిధులను యుద్ధప్రాతిపదికన సమకూర్చాలి. పరిశోధన వసతులను అందుబాటులోకి తేవాలి. ఈ కార్యక్రమాన్ని ఏదో మొక్కుబడిగా కాకుండా ఒక మిషన్ మోడ్‌లో చేపట్టాలి.

# గాజాలో ఆకలిచావులు



హమాస్‌ను శిక్షించే పేరుతో గాజాపై ఇజ్రాయెల్ యుద్ధం మొదలుపెట్టి 22 నెలలు కావస్తున్నది. ఆ లక్ష్యం ఎప్పుడు నెరవేరుతుందో తెలియదు గానీ 20 లక్షల మంది గాజావాసులు మాత్రం నిత్యం నరకం అనుభవిస్తున్నారు. ఎడతెరిపి లేకుండా జరుపుతున్న దాడులతో ఇజ్రాయెల్ సాగిస్తున్న దురాక్రమణ యుద్ధం అన్ని హద్దులూ దాటిపోయిందని చెప్పవచ్చు. ఇజ్రాయెల్ దాడుల్లో మరణించినవారి సంఖ్య 60 వేలు దాటడం ప్రపంచాన్ని దిగ్భ్రమకు గురిచేస్తున్నది. మృతుల్లో అత్యధికులు మహిళలు, చిన్నపిల్లలే కావడం మరీ దారుణం. ఆకాశం నుంచి కురుస్తున్న అగ్నిగోళాలతో బూడిదకుప్పగా మారిన గాజాలో ఆకలికేకలు మిన్నంటుతున్నాయి. పోషకాహార లోపంతో చిక్కిశల్యమైన పసివాళ్ల ఫొటోలు హృదయాలు ద్రవింపజేస్తున్నాయి. తల్లులు పిల్లలకు పాలసీసాల్లో ఉత్త నీళ్లు పడుతున్నారంటే అక్కడ ఎంతటి దీనస్థితి నెలకొన్నదో తెలుస్తున్నది. సుమారు రెండేండ్లుగా గాజా ఆహార కొరతను ఎదుర్కొంటున్నది. ఇటీవలి కాలంలో ఇజ్రాయెల్ అష్టదిగ్బంధం చేస్తుండటం వల్ల ఆహార పదార్థాలు బాధితులకు చేరుకోవడం గగనమవుతున్నది. ఫలితంగా పోషకాహార లోపం ప్రమాదకర స్థాయికి చేరుకుంటున్నది. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం ఈ ఏడాది ఇప్పటివరకు 74 ఆకలిచావులు సంభవిస్తే అందులో 63 ఒక్క జూలైలోనే జరిగాయి. మృతుల్లో 24 మంది ఐదేండ్ల లోపు పసిపిల్లలు కావడం విషాదకరం. గాజాలో ప్రతి ఐదుగురు పిల్లల్లో ఒకరు తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. వారి సంఖ్య కేవలం రెండు నెలల్లోనే మూడింతలు కావడం ప్రమాద ఘంటికలు మోగిస్తున్నది. గాజాలో ఆహార సమస్య సంక్షోభంగా మారుతున్నదని ఇది సూచిస్తున్నది. ప్రపంచదేశాలు, ముఖ్యంగా యూరోపియన్ యూనియన్ సహాయం అందించేందుకు ప్రయత్నిస్తున్నాయి. కానీ, ఇజ్రాయెల్ సహాయ బృందాలపైనా దాడులు జరుపుతుండటం తీవ్రమైన మానవీయ సంక్షోభానికి దారితీసింది. తక్షణం చర్యలు చేపట్టకపోతే పెద్దఎత్తున ఆకలిచావులు తప్పవని ఐరాస అత్యవసర సహాయ విభాగం అధిపతి కీత్ ఫ్లెచర్ ఒక నివేదికలో హెచ్చరించడం గమనార్హం.ఐరాస అధికారికంగా క్షామాన్ని ప్రకటించేందుకు సిద్ధమవుతున్నట్టు వార్తలు వెలువడుతున్నాయి. 'అమ్మ పెట్టదు, అడుక్కు తిననివ్వదు' అన్నట్టుగా ఇజ్రాయెల్ అనుసరిస్తున్న మొండివైఖరి ఫలితంగా నేడు గాజాలో కృత్రిమ క్షామం నెలకొన్నదన్నది వాస్తవం. ప్రపంచ దేశాలు పంపిస్తున్న మానవతా సాయం సరిహద్దుల్లో మురుగుతుంటే, అటు గాజా పౌరులు ఆకలితో అలమటిస్తున్నారు. హమాస్ పాలన స్థిరపడుతుందనే సాకుతో ఇజ్రాయెల్ ఆహార పదార్థాల సరఫరాను అడ్డుకుంటుండటం విడ్డూరం. ఇన్నాళ్లూ ఆహార కొరత లేదన్నట్టుగా వ్యవహరించిన ఇజ్రాయెల్ 'కొంత మేర' ఆకలి సమస్య ఉన్నట్టు అంగీకరించడం మరీ విడ్డూరం. అంతర్జాతీయంగా విమర్శలు అధికం కావడంతో ఇజ్రాయెల్ దాడులకు రోజువారీగా పరిమిత విరామం అమలు చేయనున్నట్టు ప్రకటించింది. అది 'సంపూర్ణ విరామం'గా ఎప్పుడు మారుతుందా? అని ప్రపంచం వేయి కండ్లతో ఎదురుచూస్తున్నది.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 5-8-2025


# యువ మనస్సులను సాధికారపరచడం

## జెడ్‌పీహెచ్‌ఎస్ మణికొండలో డిజిటల్, లైఫ్ స్కిల్స్ క్యాంప్







గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీపీసీఐ%-%హెచ్‌ఈపి చొరవతో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిజిటల్, లైఫ్ స్కిల్స్ క్యాంపు సోమవారం నిర్వహించారు. గత మూడు సంవత్సరాలుగా డిజిటల్ విద్య, జీవిత నైపుణ్యాల ద్వారా సాధికారత పొందిన పిల్లల పరివర్తన ప్రయాణాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమం విద్యార్థులు అభివృద్ధి చేసిన సృజనాత్మకత, విశ్వాసం, సాంకేతిక నైపుణ్యాలకు నిదర్శనం. వారు గర్వంగా వినూత్న డిజిటల్ కంటెంట్ నమూనాలను ప్రదర్శించారు, ప్రతి ఒక్కటి వారు రూపొందించిన, అభివృద్ధి చేశారు . వారి పని వెనుక ఉన్న భావనలను స్పష్టత, ఉత్సాహంతో వ్యక్తపరిచారు. ఈ ప్రదర్శనలు సాంకేతిక పరిజ్ఞానాన్ని మాత్రమే కాకుండా, నిరంతర నిశ్చితార్థం ద్వారా పెంపొందించబడిన విమర్శనాత్మక ఆలోచన, సమస్య పరిష్కార సామర్థ్యాలను కూడా ప్రతిబింబిస్తాయి. ఈ శిబిరాన్ని మణికొండ మాజీ కౌన్సిలర్ కె. రామకృష్ణ రెడ్డి, జెడ్‌పీహెచ్‌ఎస్ మణికొండ ప్రధానోపాధ్యాయుడు నిరంజన్, ఉపాధ్యాయుల బృందంతో కలిసి సందర్శించారు. విద్యార్థుల ప్రయత్నాలకు ప్రశంసలు వ్యక్తం చేశారు. పిల్లలు వారి సామర్థ్యాన్ని అన్వేషించడానికి, భవిష్యత్తుకు సిద్ధంగా ఉండటానికి ఒక వేదికను సృష్టించడంలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ పాత్రను ప్రశంసించారు. యువ మనస్సులను డిజిటల్ అక్షరాస్యత, జీవిత నైపుణ్యాలతో సన్నద్ధం చేయడం దీర్ఘకాలిక సామాజిక పరివర్తనకు కీలకం అనే నమ్మకాన్ని బలోపేతం చేసింది.




## ప్రతి ఒక్కరు రెండు మొక్కలు నాటి సంరక్షించాలి

### బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు హరీష్‌గౌడ్

గండిపేట్(క్రైం మిర్రర్): పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం ఎంతో ముఖ్యమని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు హరీష్‌గౌడ్ అన్నారు. వంద రోజుల ప్రణాళిక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా కమిషనర్ ఆధ్వర్యంలో ఇంటింటికి పండ్ల, ఉద్యాన వన, పూల మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు మొక్కలను అందించారు. ఈ సందర్భంగా కమిషనర్‌తో పాటు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్రతి ఇంటికి రెండు మొక్కలు నాటి పర్యావరనాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రానగర్ కాలనీ ప్రెసిడెంట్ లక్ష్మణ్, శివకుమార్, సాయి, శ్రీనుగౌడ్ తదితరరులు పాల్గొన్నారు.

## సీఎం వ్యాఖ్యలపై మరోసారి మండిపడ్డ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి విమర్శల జ్వాల కక్కారు. ఏబిసిడిలు రాని వారు కూడా సోషల్ మీడియా జర్నలిస్టులమని చెప్పుకుంటున్నారని, ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు పరోక్షంగా సోషల్ మీడియా పట్ల విపరీతమైన అవమానంగా నిలుస్తున్నాయని రాజగోపాల్ విమర్శించారు. ట్విటర్ ద్వారా స్పందించిన ఆయన, "తెలంగాణ ఆకాంక్షల మేరకు సోషల్ మీడియా తన శక్తి మేరకు పనిచేస్తూనే ఉందన్నారు. వారిని తక్కువచేసే ప్రయత్నాలు, ప్రధాన మీడియా ద్వారా వారిని ఎగతాళి చేయడం అనేది విభజించి పాలించాలనే కుట్రకు తలపెట్టిన కుటీల పన్నాగమే. సమాజం ఇలా విడగొట్టే ప్రయత్నాలను సహించదు" అంటూ ట్వీట్ చేశారు. రాజగోపాల్ రెడ్డి ట్వీట్‌లో సీఎం వ్యాఖ్యల పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ, సోషల్ మీడియా పాత్రికేయులను అవమానించడాన్ని తప్పుబట్టారు. సదరు వ్యాఖ్యలు తెలంగాణ ప్రజాస్వామ్యానికి నష్టం కలిగించే విధంగా ఉన్నాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

## తల్లి ముర్రు పాలు..శిశువుకు మొదటి టీకా!

### ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు అధికారి మమత సూచన



మిర్యాలగూడ, ఆగస్టు 4 (క్రైమ్ మిర్రర్): శిశువు పుట్టిన వెంటనే తల్లి ఇచ్చే ముర్రు పాలు వ్యాధినిరోధక టీకాలా పని చేస్తాయని మిర్యాలగూడ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు అధికారి (పిఓ) రేఖల మమత పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా మిర్యాలగూడ మండలంలోని చిల్లపురం సెక్టార్‌లోని శ్రీనివాస్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.పసుపు పచ్చని రంగులో వచ్చే ముర్రు పాలు శిశువుకు జీవితాంతం ఆరోగ్య బలాన్ని ఇస్తాయని, వాటిని వృధా చేయకూడదని తల్లులు తెలుసుకోవాలని సూచించారు. ముర్రు పాలను తొలగించడం ఓ పెద్ద మూఢనమ్మకమని ఆమె పేర్కొన్నారు.పాల పట్టడమే తల్లికి పాల ఉత్పత్తి ప్రారంభమయ్యే సంకేతమని,ఈ దశలో తల్లి పోషకాహారాన్ని, క్యాల్షియం, ఐరన్ వంటి సప్లిమెంట్లను తీసుకోవడం ఎంతో అవసరమన్నారు.8 నెలల గర్భిణీలను గృహవిజిట్ చేసి అవగాహన కల్పిస్తున్నామని ఆమె తెలిపారు. పుట్టిన గంటలోపు ముర్రు పాలను తప్పక బిడ్డకు ఇవ్వాలన్నారు.ఆరు నెలల వరకూ తల్లిపాలే అందించాలనీ, ఆ తర్వాత అనుబంధ పోషకాహారం ప్రారంభించి, రెండేళ్ల వరకూ తల్లిపాలు కొనసాగించాలన్నారు.కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం. శేషగిరి శర్మ, మాజీ సర్పంచ్ బి. వెంకటరమణ చౌదరి, సూపర్వైజర్ ఆర్. వాణి, అంగన్‌వాడీ టీచర్లు వి. దుర్గాభవాని, శంకరమ్మా, సక్కు, హెల్పర్ మంగ పాల్గొన్నారు. అలాగే ఆరోగ్యశాఖ నుంచి రూప, జయరాణి, రెహానా, ఆశాకార్యకర్త శ్రీనివాస్, కుమారి, పలువురు గర్భిణీలు, బాలింతలు, ప్రీ-స్కూల్ పిల్లల తల్లులు, లబ్ధిదారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.




## నీలకంఠ రామస్వామి రక్షణకు శాశ్వత రోడ్డు

### బ్రిడ్జ్ నిర్మాణానికి హామీ - ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

### శ్రీరాముని పాదం వేసిన పుణ్యభూమికి రిజర్వాయర్ ముప్పు.

### శివన్నగూడ రిజర్వాయర్ నిర్మాణంలో మునిగిపోతున్న ప్రాచీన దేవాలయ మార్గం.



మర్రిగూడ, (క్రైమ్ మిర్రర్):- మునుగోడు నియోజకవర్గంలోని పురాతన పుణ్యక్షేత్రం శివన్నగూడ శ్రీ నీలకంఠ రామస్వామి దేవస్థానం రక్షణకు, నూతన శాశ్వత రోడ్డు మరియు బ్రిడ్జ్ నిర్మాణానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న శివన్నగూడ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఫలితంగా, దేవాలయానికి వెళ్లే ప్రస్తుత రహదారి మునిగిపోనుంది. ఈ విషయాన్ని దేవస్థానం చైర్మన్ రాపోలు యాదగిరి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ శివన్నగూడ పైలాన్ వద్ద ఆగిన ఆయన పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "పుణ్యక్షేత్రాల పరిరక్షణ మన బాధ్యతని, శ్రీరాముని పాదం వేసిన పవిత్ర స్థలానికి శాశ్వత రహదారి, వంతెన నిర్మాణానికి అవసరమైన సహాయాన్ని అందిస్తాను," అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకవర్గం సభ్యులతో పాటు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామదాస్ శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మేతరి యాదయ్య, చిట్యాల రంగారెడ్డి, ముడిగ నరసింహ యాదవ్, మోర నరసింహ ముదిరాజ్, అయితగోని వెంకటయ్య గౌడ్, గ్రామస్తులు ఇరుగదిండ్ల సత్తయ్య, పేరుమల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుంది

### నిరుద్యోగులను నిలువునా దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి, కట్టెల మండి గౌతమ్




గండిపేట్(క్రైం మిర్రర్): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా మోసం చేస్తుందని రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి, కట్టెల మండి గౌతమ్ ఆరోపించారు. బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్‌లోని డైరీ ఫామ్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఫీజు రియంబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి 4 వేలు, సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి విద్యార్థులను మభ్యపెడుతుందన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు, విద్యార్థులు ఏకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్‌వీ అధ్యక్షులు కట్టెలమండి గౌతమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ ధోని, ప్రధాన కార్యదర్శి అఖిరానందన్, నిష్కల్‌రెడ్డి, శివ, అభినవ్, ప్రతీక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఒక మొక్కను నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలి

### ఎంజీఐటీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.చంద్రమోహన్‌రెడ్డి




గండిపేట్(క్రైం మిర్రర్): మహాత్మగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో వన మహోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.చంద్రమోహన్‌రెడ్డి, నార్సింగి మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ రతన్, డిఈ నరేష్, ఏఈ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. వృక్షాలు పెరిగి పెద్దవై మన నిజజీవితంలో ఎన్నో రకాలుగా ఉపయోగపడతాయన్నారు. కళాశాలలోని చదువు(విద్య)మీ నిజజీవితంలో అలాగే ఉపయోగపడుతుందన్నారు. ప్రతి విద్యార్థి ఒక్క మొక్కను నాటి దానిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు, నార్సింగి మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ లచ్చిరాం, కళాశాల పిటి లుగ్నాబాస్, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి.బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

గుండాల క్రైమ్ మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా: గుండాల మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముత్య%శీ% యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు వారి కుటుంబానికి గ్రామ టిఆర్ఎస్ నాయకులు 28000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు మేడే రామచంద్రు, నాయకులు బండారు శ్రీనివాస్, అనోజు శ్రీను, యాదగిరి, చంద్రయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# పేద ప్రజల పక్షాన ఉద్యమించి సమస్యలు పరిష్కరిస్తాం

రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి





గండిపేట్(క్రైం మిర్రర్): పేద ప్రజలందరికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటూ వారి తరపున పోరాటాలు చేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాలనీలలో జనావాసల మధ్యలో ఎస్‌టిపి ప్లాంట్ పెట్టకూడదని సోమవారం ఆ ప్రాంత వాసులతో కలిసి కొంగరా కలాన్‌లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్‌లో రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ కార్తీక్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ బండ్లగూడ మున్సిపల్‌లో కాలనీల మధ్యలో ఎస్‌టిపి ప్లాంట్ పెట్టకూడదని కాలనీ వాసులు అనేక రోజులుగా ధర్నా చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం దారుణంగా ఉందన్నారు. అదే విధంగా టీఎన్‌జీవోలోని పేదలకు చెందాల్సిన భూమి ఎవరు కబ్జా చేసినా ఉపేక్షించేది లేదు వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వం కాబట్టి ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. కబ్జా చేసి దొంగ సర్టిఫికెట్లు తయారు చేసి అమ్మే వారి దగ్గర ఎవరు కొని నష్టపోవద్దని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ కురుమ, యూత్ అధ్యక్షులు అక్కెం రాఘవేందర్‌యాదవ్, విద్యా విభాగం అధ్యక్షులు మధుచారి, మైసిరెడ్డి, సోమ శ్రీనివాస్‌గుప్తా, కాంతు, దుర్గేష్, భూదేవి, సరిత మహేష్ నేత, అరుణరెడ్డి, శంకర్‌నాయక్, గుమ్మడి కుమార్, రాజేష్‌యాదవ్, జగన్, బాలరాజుయాదవ్, సునీల్, సింహాద్రి, బొంబాయి రవి, అశోక్‌కుమార్, సందీప్‌గుప్తా, దుర్గాప్రసాద్, శ్రీకాంత్, బిక్షు, వెంకటేష్, చందు, కిరణ్, పరమేష్, భమిని, మల్లేష్, పట్టియానాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## రెండవ దశ ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తులు చేసుకోవాలి

నార్సింగి మున్సిపాలిటీ మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణ మోహన్ రెడ్డి

గండిపేట్, (క్రైమ్ మిర్రర్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చని నార్సింగి మున్సిపాలిటీ మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణ మోహన్ రెడ్డి వెల్లడించారు. ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు మళ్లీ రెండవ విడత దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించిన నేపథ్యంలో ప్రజలు అవకాశాన్ని సద్వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో నివసించే అర్హత కలిగిన నిరుపేదలకు ఈ అవకాశం ఉందన్నారు. అర్జిదారుని పేరిట ఇప్పటికే సొంత ఆర్‌సీసీ ఇల్లు ఉండకూడదని, ఇల్లు నిర్మాణం కోసం సొంత ఖాళీ స్థలం కలిగి ఉండాలని, బీపీఎల్ కుటుంబానికి చెందినవారై ఉండాలని, కనీసం 2 గదులు, కిచెన్, టాయిలెట్ కలిగిన 400%-%600 ఎస్ఎఫ్‌టీ కొత్త ఇల్లు నిర్మించాలన్నారు.

## జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య నాయకులు ఎల్లంకి రమేష్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్సనల్ పి ఏ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ....!



జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్): హైదరాబాదులో సీఎం .రేవంత్ రెడ్డి . పిఏ. వేం నరేందర్ రెడ్డిని కలిసి. జగిత్యాల జిల్లా ఆర్యవైశ్యల. సమస్యలు సీఎం గారికి . వివరించగలరని. విన్నపిస్తూ వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ కటకం భాస్కర్. జిల్లా సీనియర్ నాయకులు మహంకాళి రాజన్న పాల్గొన్నారు.

## వివేకానంద నగర్ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ




కూకట్ పల్లి, ఆగస్ట్ 04 (క్రైమ్ మిర్రర్) : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) ఆధ్వర్యంలో కూకట్‌పల్లి సర్కిల్-24 పరిధిలోని వివేకానంద నగర్ కాలనీలో సీసీ రోడ్డుల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నేడు ఘనంగా నిర్వహించబడింది. వివేకానంద నగర్ కాలనీ పలు వీధుల్లో నిర్వహించనున్న రోడ్డుల నిర్మాణానికి రూ.65.40 లక్షల అంచనా వ్యయంతో ఈ పనులు చేపట్టనున్నారు. ఈ శంకుస్థాపనను అరేకపూడి గాంధీ (పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యే), వివేకానంద నగర్ కాలనీ అధ్యక్షులు (బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు) వడ్డేపల్లి రాజేశ్వరరావు తో కలిసి శిలాఫలకాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ రోజా, వివేకానంద నగర్ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఐసీఎఫ్ఏఐ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ - ప్రపంచ స్థాయి అకౌంటింగ్ నైపుణ్యాలకు ఊతమిస్తూ ఏ సి సి ఏ తో అవగాహన ఒప్పందం




క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : ఐసీఎఫ్ఏఐ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇస్ఫయ్ ప్రపంచ స్థాయి అకౌంటింగ్ మరియు ఫైనాన్స్ విద్యా ప్రమాణాలను అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన వ్యూహాత్మక భాగస్వామ్యానికి నాంది పలుకుతూ, యునైటెడ్ కింగ్డమ్కు చెందిన అసోసియేషన్ ఆఫ్ ఛార్టర్డ్ సర్టిఫైడ్ అకౌంటెంట్స్ ఏ సి సి ఏతో ఒక ప్రముఖ అవగాహన ఒప్పందం ఎమ్ ఓ యు ను కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యాన్ని భారత్లో ఏ సి సి ఏ అధికారిక లెర్నింగ్ పార్టనర్ అయిన జెల్ ఎడ్యుకేషన్ ద్వారా సుసాధ్యం చేశారు. ఈ ఒప్పందం ద్వారా ఐ సి ఎఫ్ ఏ ఐ విద్యార్థులకు అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ప్రొఫెషనల్ అర్హతలను పొందే అవకాశాలు లభిస్తాయి. విద్యార్థుల ఉద్యోగయోగ్యతను పెంపొందించడంతో పాటు వారి విద్యా ప్రయాణాన్ని ప్రపంచ పరిశ్రమ ప్రమాణాలకు అనుగుణంగా సమకూర్చే అవకాశాలు ఈ ఒప్పందంతో ఏర్పడనున్నాయి. ఈ సందర్భంగా మాట్లాడిన ఇస్ఫయ్ ప్రతినిధులు, విద్యా వృత్తి ప్రమాణాలను సమన్వయపరిచే విలువ ఆధారిత కార్యక్రమాలను అందించడంలో విశ్వవిద్యాలయం నిబద్ధతకు ఈ ఒప్పందం మరో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇది పాఠ్యపద్ధతుల సమన్వయం, అధ్యాపకుల అభివృద్ధి, పరిశ్రమ అనుభవం, మరియు విద్యార్థులకు వారి డిగ్రీలతో పాటు ఏ సి సి ఏ అర్హతను పొందే అవకాశాలను పెంపొందించడంలో దోహదం చేయనుంది. ఈ అవగాహన ఒప్పందం ప్రక్రియలో ఏ సి సి ఏఇండియా దేశాధ్యక్షుడు శ్రీ ప్రభాన్షు మిత్తల్, ఏ సి సి ఏ ఇండియా డైరెక్టర్ మొహమ్మద్ సాజిద్ ఖాన్, జెల్ ఎడ్యుకేషన్ తరపున యూనివర్సిటీ పార్టనర్ షిప్స్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ రాజీవ్ పరక్కల్, ఏ సి సి ఏ సౌత్ ఇండియా విద్యా భాగస్వామ్యాలు లీడ్ అల్థియా లీ పాల్గొన్నారు. ఇస్ఫయ్ తరపున రిజిస్ట్రార్ డా. విజయలక్ష్మి ఒప్పందం పై సంతకం చేయగా, తాత్కాలిక వైస్ చాన్సర్ డా. టీ. కోటిరెడ్డి వారి సాన్నిధ్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డా. ఎస్. వేను గోపాల్, డా. సి. పద్మావతి, డా. సంజయ్ ఫులోరియా, డా. డి. సతీష్, డా. శైలజన్, ప్రొఫెసర్ సిందుజా, డా. పి. శశికళ, డా. సరవణన్, డా. అశోక్ కుమార్, డా. రాజ్యలక్ష్మి, డా. ఎం. భాస్కర్ రావు మరియు శ్రీ పి. మురళీధరణ్ హాజరయ్యారు. ఈ ఒప్పందం విశ్వవిద్యాలయం ప్రతిపాదించే భావితర విద్యార్థులను సిద్ధం చేయడం, పరిశ్రమ నాయకులతో సార్థక సంబంధాలను పెంపొందించడం, నవోన్నతికి, ఉద్యోగ అవకాశాలకు మరియు వృత్తి ప్రావీణ్యానికి ప్రోత్సాహం ఇవ్వడంలో కీలకంగా నిలవనుంది.



## ఘనంగా తల్లిపాలవారోత్సవాలు

కోదాడ ఆగస్టు 04 (క్రైమ్ మిర్రర్)-: ఐసిడియస్ కోదాడ సెక్టార్ పరిధిలో 12వ వార్డులో ఉన్న బ్రహ్మం గారి వీధి అంగన్ వాడి కేంద్రంలో సోమవారం రోజున తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమం లో ఏ ఎన్ యమ్ జయ, అంగన్ వాడి టీచర్ అరుణ ఆశా కార్యకర్త సుమలత పాల్గొన్నారు. అంగన్ వాడి టీచర్ అరుణ మాట్లాడుతూ గర్భిణి బాలింతలకు తల్లి పాల పై వాటికున్న ప్రాముఖ్యతను తెలియజేసినారు. గర్భిణి అంగన్ వాడి కేంద్రం లో నమోదు అయిన వద్ద నుండి వారికి ప్రతి రోజు ఆరోగ్య లక్ష్మి కార్యక్రమం లో బాగంగా మధ్యాన్నం బోజన సదుపాయాన్ని గర్భిణి బాలింతలు అందరూ వినియోగించుకోవాలి అని సూచించినారు. మరియు ప్రతి రోజు 200 గ్రాముల పాలు తీసుకోవాలి ఉడకపెట్టిన కోడి గ్రుడ్లు తీసుకోవాలని సూచించారు. గర్భిణీ ప్రసవంతరం బిడ్డకు వెంటనే ముర్రు పాలు త్రాగించాలని వాటిల్లో ఉండే పోషకాలు, ఇమ్యూనిటీ పవర్ ఉంటుందని తెలిపారు. ఇవి త్రాగకపోతే బరువు తక్కువగా ఉంటారని ముర్రు పాలు త్రాగిన బిడ్డ బలవర్ధకంగా ఉంటాడని ప్రతిబాలింత తప్పకుండా ఆకుకూరలు ఉడక బెట్టిన గ్రుడ్లు తీసుకోవాలని తెలియజేసినారు. 6 నెలల నుండి 3 సంవత్సరాల బిడ్డకు బాలామృతం పాకెట్ అంగన్ వాడి ద్వారా అందజేయుచున్నామని వారికి 16 గ్రుడ్లు టి హెచ్ ఆర్ ఇస్తున్నామని చెప్పినారు. కేంద్రం లో ఆట పాటలతో కూడిన ఫ్రీ స్కూల్ విద్యను 3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు చెప్పుచున్నామని వారికి నర్సరీ విధ్య పూర్తి చేపిస్తామని తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని అందరూ పిల్లలను అంగన్ వాడి కేంద్రం లో జాయిన్ చేపించాలని కోరినారు. ఈ కార్యక్రమం లో బ్రహ్మం గారి వీధి అంగన్ వాడి కేంద్రంలో గర్భిణి బాలింతలు చిన్న పిల్లల తల్లులు ఫ్రీ స్కూల్ తల్లులు పాల్గొన్నారు.

# విద్యార్థి సంక్షేమం కోసం ఎస్ఎఫ్ఐ చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర

### నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 6 నియోజకవర్గాలు, 26 మండలాల్లో యాత్ర

### సంక్షేమ హాస్టల్స్, గురుకులాల సమస్యలపై ఎస్ఎఫ్ఐ అధ్యయన పర్యటన

### విద్యార్థుల మద్దతుతో ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపు

మిర్యాలగూడ, ఆగస్టు 4 (క్రైమ్ మిర్రర్): సంక్షేమ హాస్టల సంరక్షణ, ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సంఘర్షణ సైకిల్ యాత్ర" నేడు (ఆగస్టు 5) మిర్యాలగూడకు చేరనుంది. ఈ విషయాన్ని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు ఎం.జగన్ నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ యాత్ర నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆరు నియోజకవర్గాలు, 26 మండలాలను స్పృశించగా, విద్యార్థుల సమస్యలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా సాగుతోంది. విద్యార్థులు ఎండలో కాలి నేలపై, వానలో తడుస్తూ తమ హక్కుల కోసం ముందుకు సాగుతున్న ఈ యాత్ర పేద, మధ్య తరగతి విద్యార్థుల విద్యా హక్కు కోసం జరుగుతున్న ప్రజాస్వామిక పోరాటంగా కొనియాడుతున్నారు. గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేస్తూ, వాటి పరిష్కారానికి ప్రభుత్వాన్ని చైతన్యపరచడమే లక్ష్యంగా ఈ యాత్ర కొనసాగుతున్నది. సైకిల్ యాత్ర మిర్యాలగూడకు చేరుతున్న సందర్భంగా విద్యార్థులు, యువత, ప్రజాసంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలపాలని, విద్యార్థి సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులో కూడా ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని జగన్ నాయక్ పిలుపునిచ్చారు.



# మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

## జిల్లా కలెక్టర్ లలిత త్రిపాఠి ఆదేశం



మిర్యాలగూడ, ఆగస్టు 4 (క్రైమ్ మిర్రర్): మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి కొత్త అదనపు భవన నిర్మాణ పనులు రెండు నెలల్లో పూర్తిచేసి ప్రజల వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఈ పనుల పురోగతిని సోమవారం ఆమె మిర్యాలగూడ శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రికి మంజూరైన 160 కెవీ జనరేటర్‌ను నెల రోజుల లోపు ఏర్పాటు చేయాలని, ఆసుపత్రి పడకల సంఖ్య 100 నుండి 200కు పెరగడం నేపథ్యంలో మంజూరైన ఏడుగురు అదనపు సానిటేషన్ సిబ్బందిని వెంటనే నియమించుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో డాక్టర్లు,సిబ్బంది, ఓపీ రిజిస్టర్లు, రోగుల రికార్డులు తనిఖీ చేసిన కలెక్టర్, డయాలసిస్, సర్జరీ సేవల నిర్వహణపై డాక్టర్లతో ప్రత్యేకంగా మాట్లాడారు. నూతన భవన నిర్మాణంలో పెండింగ్‌లో ఉన్న రూ. 4.5 కోట్ల బిల్లులు త్వరగా విడుదల చేసేందుకు అవసరమైన వివరాలను సమర్పించాల్సిందిగా ఆదేశించారు. ఆసుపత్రిలో అత్యవసర సేవలకు కాజువాల్టీ విభాగంలో ఎప్పటికప్పుడు డాక్టర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఆసుపత్రి ప్రగతిపై వివరాలు ఇచ్చిన డాక్టర్ మాతృనాయక్ జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ మాతృనాయక్ మాట్లాడుతూ..గత నెలలో మిర్యాలగూడ ఆసుపత్రిలో 250 సర్జరీలు, 20 మేజర్ సర్జరీలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. మోకాలి, హిప్ మార్పిడి సర్జరీలు కూడా చేయడం జరిగింది. రాష్ట్రంలో ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్న ఈ ఆసుపత్రి లక్ష్య పథకం కోసం ఎంపికైందని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ సమరద్, తహసీల్దార్ ఎస్. సురేష్ కుమార్, డాక్టర్లు మాధవ్ కుమార్, జగేందర్ పాల్గొన్నారు.

# గుండెపోటుతో రైతు మృతి..

### మృతిచెందిన మాజీ హమాలీ మేస్త్రి సమ్మరాతి సారయ్య



**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామానికి చెందిన సమ్మరాతి సారయ్య ( 50) సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. వివరాలుకి వెళ్తే అంబటి పెల్లి గ్రామానికి చెందిన సారయ్య తన పంట పొలంలో నీరు పెట్టుకుంటున్న క్రమంలో తీవ్ర అస్వస్థతకు గురై స్థానిక డాక్టర్ ని సంప్రదించాడు వైద్యుని సలహా మేరకు మహాదేవుపూర్లోని సామాజిక ఆసుపత్రికి తరలించగా మార్గం మధ్యలో మృతి చెందినట్లు మృతి చెందినట్లు సామాజిక ఆరోగ్య సిబ్బంది వెల్లడించారు.

# తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష

క్రైమ్ మిర్రర్ పెగడపల్లి: జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం దేవి కొండ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా గర్భవతులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను,ముర్రుపాలకు సంబంధించిన పోషక విలువల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శారద, ఆయా స్రవంతి, పిల్లల తల్లిదండ్రులు, గర్భిణి స్త్రీలు, బాలింతలు పాల్గొనడం జరిగింది.





# పట్టాదారు పాసు పుస్తకం పోయినది

### ఎవరికైనా దొరికిన యెడల సంప్రదించండి

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 04 :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం కొత్తూరు నారాయణపురం గ్రామానికి చెందిన ఉబ్బా వెంకటరత్తమ్మ , వయస్సు 60 సం.లు (సీనియర్ సిటిజెన్) , భర్త భద్రయ్య (లేటు) , వృత్తి వ్యవసాయం , కులము ఎస్టీ కోయ తెలుపునది ఏమనగా .. నా పేరున ఉన్న పట్టా నెంబరు 104 , పాసు పుస్తకం నెంబర్ యు 55252 , సర్వే నెంబరు 4/3, 12/3,12/4 విస్తీర్ణము ఎకరాల .7-99 సెంట్లు యర్రబోరు గ్రామం , పినపల్లి రెవిన్యూ గ్రామం , ఎటపాక రెవిన్యూ పరిధికి చెందినది. నేను కొత్తూరు నారాయణపురం నుండి భద్రాచలం బ్యాంకు పనిమీద ఆటోలో వెళ్ళుచుండగా భూమికి సంబంధించిన ఒరిజనల్ పాసుపుస్తకం పడిపోయింది. నేను చాలాచోట్ల వెతికినా కాని అట్టి పాసు పుస్తకం ఆచూకీ దొరకలేదు. కాబట్టి ఎటపాక పోలీస్ స్టేషన్ లో తగు విచారణ నిమిత్తం కంప్లైంట్ చేసి ఉన్నాను. ఒకవేళ పట్టాదారు పాస్ పుస్తకం ఎవరికైనా దొరికిన యెడల ఈ నంబర్లకు 9912256157 , 7036179465 కాల్ చేయగలరని తెలియపరుస్తున్నాను.

## రిజర్వేషన్ల అమలు కై 5న సిపిఎం ఆధ్వర్యంలో జరిగే

# ధర్నాను జయప్రదం చేయండి



### సిపిఎం జిల్లా కార్యదర్శి జై వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

**మోతె , ఆగస్టు 04 ( క్రైమ్ మిర్రర్ ):** తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ తో ఈ నెల 5న హైదరాబాద్ ఇందిరా పార్క్ జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో జరిపిన కులగణన ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు అసెంబ్లీలో బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపిస్తే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీ ల రిజర్వేషన్ల ను అడ్డు కుంటుందని ఆరోపించారు. బీసీల రిజర్వేషన్ల పై ఆర్డినెన్స్ తీసుకువచ్చి గవర్నర్ కు పంపిస్తే ఆయన కూడా జాప్యం చేస్తున్నారని అన్నారు. దీని వల్ల స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యం అవుతూ కేంద్రం నుండి గ్రామ పంచాయతీలకు రావలసిన నిధులు రాకుండా పోతున్నాయి అని అన్నారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్ లాంటి బిజెపి పాలిత రాష్ట్రాలలో ముస్లింలకు రిజర్వేషన్లు అమలు చేస్తున్న బిజెపి తెలంగాణలో మాత్రం అమలుకు అడ్డు కుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బీసీల రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ఆమోదించాలని, చట్టం చేయాలని ఆగస్టు 5న హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర మహాధర్నా నిర్వహిస్తున్నామని అన్నారు. బీసీ రిజర్వేషన్ల పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకపక్షంగా వ్యవ హరించ కుండా అందరినీ కలుపుకొని బిజెపి పై ఒత్తిడి తెచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు ఐక్య పోరాటాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీను, కిన్నెర పోతయ్య, కక్కిరేణి సత్యనారాయణ, గుంట గాని ఏసు, సోమ గాని మల్లయ్య, జంపాల స్వరాజ్యం, చర్లపల్లి మల్లయ్య, బానోతు లచ్చిరాంనాయక్ పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినుల అస్వస్థతపై మాజీ ఎంపీ నామ ఆరా



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో పలువురు బాలికలు సోమవారం ఉదయం అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆరా తీశారు. విద్యార్థినులు ప్రస్తుతం కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, వారి ఆరోగ్య పరిస్థితి పై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైతే మెరుగైన వైద్యం కోసం వారిని జిల్లా కేంద్రానికి తీసుకువెళ్ళి వైద్యం అందించాలన్నారు. గత పదిహేడవ లోక్ సభ సమయంలో తన నిధులు నుండి కేటాయించిన అంబులెన్సు స్థానిక కల్లూరు ప్రభుత్వ హాస్పిటల్లో నే అందుబాటులో ఉందని గుర్తు చేశారు. ఇటువంటి ఘటనలు జరిగిన ప్రతిసారీ ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతూనే, సమస్యల మూలాలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఆశ్రమ పాఠశాలలు గిరిజన పిల్లలకు విద్య అందించే ముఖ్య కేంద్రాల్లో సరైన పర్యవేక్షణ లేకపోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. విద్యార్థుల ఆహార నాణ్యత, పరిసరాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల రాష్ట్రంలో జరుగుతున్న వరుస సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలల నిర్వహణపై సమగ్ర సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థినులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, వారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పాలని స్థానిక బిఆర్ఎస్ నాయకులతో పాటు అధికారులను కోరారు. ఈ ఘటనపై నిష్పాక్షికంగా విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని నామ పేర్కొన్నారు.

# దిల్ కుష్ నగర్ లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తా

### బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

**బాలానగర్, ఆగస్టు 04 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ దిల్ కుష్ నగర్ కాలనీ వాసులు ఓపెన్ నాలా వల్ల ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలపై కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి కి ఫిర్యాదు చేశారు. ఓపెన్ నాలా కారణంగా విపరీతంగా దోమలు వస్తున్నాయని, అలాగే మురికి నీరు రోడ్డుపై ప్రవహించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. దీని వల్ల అనేక మంది వైరల్ జ్వరాల బారిన పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలను విన్న కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తక్షణమే స్పందిస్తూ ప్రక్కన ఐడిపిఎల్ స్థలం వల్ల సాంకేతిక సమస్య ఏర్పడిందని తెలిపారు. సంబందిత అధికారితో మాట్లాడి త్వరలో ఓపెన్ నాలా సమస్యకు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని వాటర్ వర్క్స్ మేనేజర్ అనిల్ కుమార్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో దిల్ కుష్ వాసులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

# తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం

### సూపర్వైజర్ యశోద

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్)::** బిడ్డ పుట్టగానే గంటలోపు తల్లి ముర్రుపాలు బిడ్డకు పట్టించడం వల్ల, పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలే ఇవ్వాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ముమ్మడి యశోద అన్నారు. మర్రిగూడ అంగన్వాడి కేంద్రంలో సోమవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమని, తల్లిపాలు అమృతంతో సమానమన్నారు. శిశువులో రోగ నిరోధక శక్తి పెరిగి, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే బిడ్డ పుట్టగానే గంటలోపు తల్లి ముర్రుపాలు తాపాలన్నారు. ఇలా ఆరు నెలల పాటు



శిశువుకి తల్లిపాలనే ఇవ్వాలని ఆమె తల్లులకు సూచించారు. సంపూర్ణ ఆరోగ్యానికి తల్లిపాలు తప్పనిసరిగా పట్టించాలన్నారు. అనంతరం బాలింతలకు ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైసర్ శ్రీలత, ఏఎన్ఎం అరుణ, ఆశాలు, అంగన్వాడీ టీచర్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు చదువులో ఆటకం లేకుండా ఆర్థిక సహకారం



గండిపేట్(క్రైం మిర్రర్): భారత రాష్ట్ర సమితి పార్టీ కార్య నిర్వహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు పుట్టిన రోజున తలపెట్టిన గిఫ్ట్ ఏ స్మైల్ పిలుపు మేరకు వారి ప్రేరణతో వీ ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు ఉపాధ్యక్షుడు, బి.ఆర్.ఎస్ మణికొండ పార్టీ ముఖ్య సలహాదారుడు బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి ఆర్థిక సహకారంతో గత ఏడాది మాదిరి శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ మీడియోట్ ప్రథమ సంవత్సరంలో 470 మార్కులకు గాను 462 సాధించిన విద్యార్థిని పలివేల చక్రికకు, 439 మార్కులు సాధించిన పూజాసింగ్ ల రెండవ సంవత్సరం విద్యకు గాను ప్రోత్సాహకరంగా కళాశాల పాక్షిక ఫీజు చెల్లింపు సోమవారం రోజున బ్యాంకు చెక్ ద్వారా రాష్ట్ర పార్టీ యువ నాయకుడు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లోల్ల కార్తీక్ రెడ్డి అందజేయడం జరిగిన్నారు. వీ ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు తెలియ చేశారు. కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ మునిసిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళతో పాటు ట్రస్టు సభ్యురాలు సుమ నళిని, బి.ఆర్.ఎస్ పార్టీ మణికొండ స్థానిక నాయకులు గుట్టమీది నరేందర్, రామసుబ్బారెడ్డి, ఆరిఫ్ మహమ్మద్, మహేశ్వరం సుమన్, శేఖర్, విద్యార్థినిల తండ్రులు పి.అర్జున్ మరియు మనోజ్ సింగ్ తది తరులు పాల్గొన్నారు.



## నూతన కమిటీని ఎన్నుకున్న భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితికి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి మహేశ్వర ఇన్చార్జి సంజే గణటి, నియోజకవర్గ కన్వీనర్ కీసర గోవర్ధన్ రెడ్డి, కో కన్వీనర్ సోమేశ్వర్ సమక్షంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులుగా నడికుడి యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా రామిడి తుఫాన్ రెడ్డి, దడిగ శంకర్, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గూడెపు ఇంద్రసేన, నిమ్మల శ్రీకాంత్ గౌడ్, టేకుల భాస్కర్ రెడ్డి, బొర్ర జగన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిలుగా పెద్దబావి సుదర్శన్ రెడ్డి, పాలుబాయి లక్ష్మణ్, రామిడి శూరకర్ణ రెడ్డి, కార్యదర్శులుగా గొల్ల లక్ష్మీనారాయణ, గడ్డం వెంకటేష్, నవారు శ్రీనివాస్ రెడ్డి, జగదీశ్వర్ రాజు గుప్తా, మిర్జుల విజెందర్ బిట్టు, వర్షవత్ తిరుపతినాయక్, చేగురి పెరమేశ్, కాసోజు నయన చారి, కోశాధికారిగా భీమిడి చంద్రపాల్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## జర్నలిజంలో నైపుణ్యాలకే ప్రాధాన్యం

### మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నైపుణ్యంతో కూడిన జర్నలిజాన్ని సమాజానికి అందించాలని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ భవనంలో గిరిజన జర్నలిస్టులకు రెండు రోజులపాటు- శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టులు వృత్తితోపాటు- తమని తాము తీర్చిదిద్దుకుంటూ జర్నలిజంపట్ల ఆసక్తి కనబరిచేలా వార్తలు రాయాలన్నారు. అందులోభాగంగానే గిరిజన జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణా తరగతులు ఏర్పాటు- చేశామన్నారు. అదే విధంగా విడతల వారీగా ఈ జర్నలిస్టుల శిక్షణా తరగతులు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. సమాచార శాఖ అదనపు సంచాలకులు డి.ఎస్. జగన్ మాట్లాడుతూ, గిరిజన జర్నలిస్టులకు మీడియా అకాడమి శిక్షణా తరగతులు నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు. నేను కూడా గిరిజన బిడ్డనే కాబట్టి ఈ విధంగా మిమ్మలను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అదే విధంగా శిక్షణలో పాల్గొంటున్న గిరిజన విలేకరులు మన గిరిజన జాతి ఔన్నత్యాన్ని చాటేలా కృషి చేయాలని కోరారు. శిక్షణా తరగతులలో ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ జర్నలిజం గతం, వర్తమానం, భవిష్యత్తు - మీడియా ధోరణులు, ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తల గురించి వివరించారు. దిశ ఎడిటర్ మార్కండేయ వార్తా కథనాలు - ప్రత్యేక కథనాలు ఎలా రాయాలో తెలియజేశారు. గిరిజన జర్నలిస్టులు అడవి బిడ్డలు కాబట్టి వారు ప్రత్యేక వ్యాసాలు రాయాలన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ గోవింద్ రెడ్డి నేర వార్తల సేకరణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చట్టాలపై అవగాహన ఉండాలని, వార్తలు సేకరించే ముందు నిజనిర్ధారణ చేసుకొని చేసుకుని వ్రాయాలని ఆయన సూచించారు, అలాగే నేర వార్తలు లలో చేయాల్సినవి చేయకూడనివి అంశాలపై క్లుప్తంగా వివరించారు. సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి సమాచార హక్కు చట్టం- 2005 గురించి సమగ్రంగా వివరించి జర్నలిస్టుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర రావు, గిరిజన జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## అదనపు జడ్జిగా జస్టిస్ తుహిన్ కుమార్ ప్రమాణం

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఏపీ హైకోర్టు అదనపు జడ్జిగా జస్టిస్ తుహిన్ కుమార్ గేదెల ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్సింగ్ ఠాకుర్ ప్రమాణస్వీకారం చేయించారు. తుహిన్ నియామకంతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 30కి చేరింది. తుహిన్ కుమార్ స్వస్థలం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కత్తుల కవిటి గ్రామం. 1994 మార్చి 9న బార్ కౌన్సిల్లో న్యాయవాదిగా ఆయన పేరు నమోదైంది. 2000-2004 మధ్య హైకోర్టులో ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా సేవలు అందించారు. 2010-14 మధ్య జీఎంసీ తరపున హైకోర్టులో స్టాండింగ్ కౌన్సిల్గా బాధ్యతలు నిర్వర్తించారు. 2016-17లో ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.




## ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి ప్రతి ఒక్కరు పాటుపడాలి

### రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్గౌడ్



గండిపేట్(క్రైం మిర్రర్): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనకు తమవంతు కృషి అందిస్తున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్గౌడ్ అన్నారు. ఉప్పర్పల్లి ప్రభుత్వ పాఠశాలలో క్లేపాట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు మెడల్స్ అందజేసి అభినందించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులను ఆదరించి ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నూతనోత్సాహాన్ని నింపుతాయన్నారు. క్లేపాట్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఫౌండేషన్ చైర్పర్సన్ ప్రియాంక మాట్లాడుతూ సేవతో మానసిక సంతృప్తి కలుగుతుందన్నారు. విద్యార్థులకు మరింత సేవలు అందించేందుకు తాము ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శంకర్రాథోడ్, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్, సామా ఇంద్రపాల్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా బాధ్యతగా భావించి మొక్కలు నాటాలి

### జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్చంద్ర



గండిపేట్(క్రైం మిర్రర్): పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటడాన్ని బాధ్యతగా భావించాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్చంద్ర సూచించారు. కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివద్ధికి మలుపు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కార్పొరేషన్ పరిధిలోని 1,2, డివిజన్లోని బైరాగిగూడలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వివిధ రకాల పూలమొక్కలను, పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డి.చంద్రశేఖర్, డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ వి.రాజ్కుమరా, ఆర్వో కె.శివకుమార్, గణేష్, అజీమ్, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఆర్పీలు, మహిళా సంఘాల ప్రతినిధులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలంతా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్చంద్ర

గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజలు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్చంద్ర అన్నారు. కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 22వ డివిజన్లోని గాయత్రినగర్ కాలనీలో తడి, పొడి, హానికర చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ వి.రాజ్కుమార్, జి.వెంకట్రెడ్డి, వార్డు రవి, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఆర్పీలు, శానిటరీ జవాన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గుండాల మండల ప్రత్యేక అధికారి గా ఏ.శ్రీనివాసరావు

**గుండాల క్రైమ్ మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు ఏ. శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని తెలిపారు. అనంతరం గుండాల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎలా జరుగుతుందో పర్యవేక్షించారు వీరితో పాటు మండల ఎంపీడీవో పి దేవేందర్ రావు తదితర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.





# ములుగు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

## అటవీ అధికారులు ఆమోదించేలా కేబినేట్ నిర్ణయం

## సీతక్క పట్టుదలతో పలు పనులకు అటవీశాఖ ఆమోదం



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ కేబినెట్ సమావేశాల్లో మంత్రి సీతక్క సుధీర్ఘ పోరాటానికి ఫలితం దక్కింది. ములుగు అభివృద్ధికి అటవీశాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కేబినెట్ సమావేశంలో మంత్రి సీతక్క తన ప్రతిపాదనలను వినిపించారు. సీతక్క ప్రతిపాదనలను అటవీశాఖ పచ్చజెండా ఊపింది. దీంతో ములుగు జిల్లా అభివృద్ధికి సీతక్క ఆధ్వర్యంలో బీజం పడింది. జిల్లా పరిధిలోని కంతనపల్లి, కొండపర్తి, కొడిశెల, ఐలాపురం, పాకాల.. దుబ్బగూడెం వరకు రోడ్ల నిర్మాణానికి అనుమతులు లభించినట్లు- మంత్రి సీతక్క తెలిపారు. పాకాల కొత్తగూడెంలో 30 పడకల ఆస్పత్రి నిర్మాణానికి క్లియరెన్స్ వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. 30 పడకల ఆసుపత్రి నిర్మాణంతో ఎంతోమంది గిరిజన ప్రజలకు వైద్యం దొరుకుతుందని ఆమె సభకు వివరించారు. తాడ్వాయి, ఏటూరు నాగరం ప్రాంతాల్లో ఎకో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక సఫారీ వాహనాలు కూడా మంజూరు చేసినట్లు- చెప్పుకొచ్చారు. తెలంగాణ వైల్డ్ లైఫ్ బోర్డు నిర్ణయంతో మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. తనకు మద్దతు తెలిపిన అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖకు, వైల్డ్ లైఫ్ బోర్డు సభ్యులకు మంత్రి సీతక్క కృతజ్ఞతలు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిగా తన బాధ్యతలు నిర్వర్తిస్తూనే.. నియోజకవర్గం అభివృద్ధికి పాటు- పడుతానని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని జనాల మనసుల్లో నుంచి తుడిచిపెట్టలేరని సీతక్క ప్రతిఘటించారు.

# మరోమారు ఎర్రవల్లిలో చండీయాగం

## పూజాకార్యక్రమాలు చేపట్టినట్లు సమాచారం

**గజ్వేల్,(క్రైమ్ మిర్రర్):** ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో చండీ యాగం రేపటి నుంచి ప్రారంభం కానుందని ప్రచారం సాగుతోంది. ఈ యాగాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. యాగం కోసం సోబవారం ప్రత్యేక పూజలు నిర్వహించారని చెబుతున్నారు. ఈ పూజా కార్యక్రమంలో కేసీఆర్‌తో పాటు- కేటీఆర్, హరీష్ రావు, జగదీశ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ చండీ యాగం మూడు రోజుల పాటు- కొనసాగనుంది. మంగళవారం నుంచి అధికారికంగా యాగం ప్రారంభమవుతుందని అంటున్నారు. ఒకవైపు యాగం ఏర్పాట్లు- జరుగుతుండగానే, ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ ముఖ్య నాయకులతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కేటీఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపైనే ప్రధానంగా చర్చలు జరిగినట్లు సమాచారం. యాగంతో పాటు రాజకీయపరమైన కీలక చర్చలు కూడా ఫామ్‌హౌస్‌లో కొనసాగాయిన, ప్రధానంగా కాళేశ్వరంపై అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారని తెలుస్తోంది.

# కేవలం బిసిలకే 42శాతం రిజర్వేషన్లు

## 10శాతం ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించం

## తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** కేవలం బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే భాజపా పూర్తి మద్దతిస్తుందని తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. ఇందులో ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించబోమని అన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. దిల్లీలో కాంగ్రెస్ ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో చేసినట్లే దిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు ముస్లింలకు 10శాతం ఇస్తామని చెప్పలేదు. బీసీలకే 42 శాతం అమలు చేస్తామంటే పూర్తి మద్దతిస్తాం. ముస్లింలకు 10 శాతం ఇస్తే.. 10 శాతం బీసీలకు అన్యాయం జరుగుతుంది. రిజర్వేషన్లను భాజపా అడ్డుకుంటోందని ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్‌ను బీసీలు నమ్మరని అన్నారు. బిసిల పేరు చెప్పి ముస్లింలకు ఇచ్చే కుట్రలను అడ్డుకుంటామని అన్నారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ఉద్దేశం లేదని రామచందర్‌రావు అన్నారు. ముస్లింలకు 10 శాతం ఇస్తే, పదిశాతం బిసిలకు అన్యాయం జరుగుతుందని ఆవేదనను వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే పాత రిజర్వేషన్లే కొనసాగించాలనేది ఉద్దేశం అని రామచందర్ రావు పేర్కొన్నారు.

# స్కూటీని ఢీకొన్న లారీ

## ముగ్గురు విద్యార్థుల దుర్మరణం

పార్వతీపురం,ఆగస్ట్4(ఆర్ఎన్ఎ): ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించి, ఓవర్ స్పీడ్, నిర్లక్ష్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ ప్రమాదాలు వందలాది కుటుంబాల్లో విషాదాన్ని నింపుతున్నాయి. తాజాగా పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ముగ్గురు విద్యార్థులు ప్రయాణిస్తున్న స్కూటీని లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ముగ్గురు గిరిజన విద్యార్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతులు కొరిసిల గ్రామానికి చెందిన కార్తీక్, ఉదయ్, జగన్ గా గుర్తించారు. మృతుల్లో ఒకే కుంటుంబానికి చెందిన ఇద్దరు అన్న దమ్ములు ఉన్నారు. ఉదయ్ కిరణ్ ఇంటర్ సెకండియర్ చదువుతుండగా, కార్తీక్ పాలిటెక్నిక్, జగన్ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- తెలిపారు.

# షూటింగ్‌లకు కొత్త వారికి కూడా అవకాశం

## తెలుగు ఫిలిం ఛాంబర్ షాకింగ్ నిర్ణయం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలుగు ఫిలిం ఛాంబర్ షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి షూటింగ్ లకు కొత్త వారికి కూడా అవకాశం కల్పించాలని నిర్ణయించింది. సభ్యత్వం లేనివారిని కూడా షూటింగ్ లకు తీసుకోవాలని ఫిలిం ఛాంబర్ భేటీలో నిర్ణయించారు. కార్మికుల జీతాల పెంపును వ్యతిరేకిస్తున్నట్లు- సోమవారం ప్రకటన విడుదల చేసింది. వేతనాలు పెంచాలని గత కొంత కాలంగా కార్మికులు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. వేతనాల పెంపుపై ఫిలిం ఫెడరేషన్ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నాకు దిగారు. షూటింగ్ లను నిలిపివేసి ఆందోళన చేపట్టారు. జీతాలు పెంచే వరకు విధులకు హాజరయ్యేది లేదని తేల్చిచెప్పారు. కార్మికుల డిమాండ్లపై ఫిలిం ఛాంబర్ సభ్యులు భేటీ అయ్యారు. కార్మిక సంఘాలు కోరుతున్నట్లు- 30 శాతం జీతాల పెంపు సాధ్యం కాదని ప్రకటన విడుదల చేసింది. తెలుగు సినీ పరిశ్రమ ఇబ్బందుల్లో ఉందని.. ఈ పరిస్థితుల్లో జీతాలు పెంచాలనడం సరికాదని ప్రకటనలో పేర్కొంది. సామరస్య పూర్వకంగా చర్చలు జరుపుతున్న సమయంలో ఆందోళనలు నిర్వహించడం సమంజసం కాదని తెలిపింది. కార్మికుల వేతనాల పెంపుతో చిన్న నిర్మాతలు ఇబ్బందులకు గురవుతారని.. వారు ఆర్థిక భారాన్ని భరించలేరని.. వేతనాల పెంపును నిర్మాతలందరూ ఏకగ్రీవంగా వ్యతిరేకించినట్లు- ప్రకటనలో పేర్కొంది. కనీస వేతన చట్టం ప్రకారం ఏ కార్మికుడినైనా నియమించుకునే హక్కు నిర్మాతలకు ఉందని తెలిపింది. హైదరాబాద్ లో లివింగ్ కాస్ట్ ఇతర నగరాలతో పోల్చితే తక్కువే ఉందని.. ఇతర సినీ పరిశ్రమలు ఇస్తున్నదాని కంటే ఇక్కడ ఎక్కువ వేతనాలు ఇస్తున్నట్లు- ఫిలిం ఛాంబర్ తెలిపింది. ఈ క్రమంలో ఫిలిం ఛాంబర్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు- ప్రకటించింది. ఇక నుంచి యూనియన్ లో సభ్యత్వం లేని కార్మికులకు సైతం అవకాశం కల్పించాలని సభ్యులు నిర్ణయించారు. సినీ పరిశ్రమలో పనిచేసేందుకు ఎంతో మంది కార్మికులు సిద్ధంగా ఉన్నప్పటికీ..

# రాజకీయాల్లో లోపించిన విలువలు

## గాంధీజీ ఆశయాలకు కట్టుబడ్డ మండలి

## తజయంతి ఉత్సవాల్లో సిఎం చంద్రబాబు




**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఒకప్పుడు విలువలతో కూడిన రాజకీయాలు చూశానని.. కానీ ప్రస్తుతం రాజకీయాలు చూస్తుంటే బాధేస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం విజయవాడలో మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లైట్ హౌస్ ఇన్ ది స్ట్రామ్ పుస్తకాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. దివి సీమ గాంధీగా మండల వెంకట కృష్ణారావు ప్రజల గుండెల్లో ఉండిపోయారన్నారు. మండల వెంకట కృష్ణారావుతో కలిసి తాను ఎమ్మెల్యేగా పని చేశానని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. గాంధీజీ ఆశయాలను తూచా తప్పకుండా ఆచరించిన వ్యక్తి మండల కృష్ణారావు అని ఆయన పేర్కొన్నారు. ఎందరో మహానుభావులకు నిలయం కృష్ణాజిల్లా అని చెప్పారు. సమాజానికి ఎక్కడ ఇబ్బంది వచ్చినా తనకు వచ్చిన ఇబ్బందిగా భావించి పని చేసిన వ్యక్తి మండలి వెంకట కృష్ణారావు అని తెలిపారు. విద్య శాఖ మంత్రిగా పని చేసే సమయంలో.. అనేక సంస్కరణలకు మండలి కృష్ణారావు ఆద్యుడని పేర్కొన్నారు. తెలుగు భాషా సంస్కృతికి పని చేసిన వ్యక్తి ఆయన అని చెప్పారు. ప్రపంచ తెలుగు మహాసభలను తెలుగు వారికి పరిచయం చేసిన వ్యక్తి కూడా మండల కృష్ణారావేనని పేర్కొన్నారు. మండల కృష్ణారావు లక్షణాలు కుమారుడు మండల బుద్ధ ప్రసాద్‌కి కూడా వచ్చాయని ప్రశంసించారు. దేశంలో కుటుంబ వ్యవస్థ ఉన్న ఏకైక దేశం భారత్ అని అన్నారు. అమెరికాలో తెలుగు వారి తలసరి ఆదాయం ఆ దేశం కంటే ఎక్కువ వస్తుందని చెప్పారు. అమెరికాలో ఇండియన్స్‌కి ఉద్యోగాలు ఇవ్వొద్దంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాత్కాలింగా చెప్పినా.. మనం లేకపోతే వాళ్లకి పనులు జరగవని వివరించారు. మన అవసరాలు వాళ్లకు ఉన్నాయి ఇవి మర్చిపోతు న్నారన్నారు. ఒకప్పుడు బిల్ గేట్స్ ఒక మాట అన్నారు... ప్రభుత్వం ఆంక్షలు పెడితే తాను ఇండియా వెళ్లి కంపెనీ పెడతానని చెప్పి.. హైదరాబాదులో మైక్రోసాఫ్ట్ కంపెనీ స్థాపించారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.

# కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ సక్సెస్

## చిత్తూరు జిల్లాలో ఏనుగులను తరిమి కొట్టిన కుంకీ

## అటవీ అధికారులను అభినందించిన పవన్ కళ్యాణ్



**చిత్తూరు,(క్రైమ్ మిర్రర్):** కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ సక్సెస్ అయ్యిందని ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. ఆపరేషన్ కుంకీతో సరిహద్దు ప్రాంత రైతులకి భరోసా అని అన్నారు. పంటల్ని ధ్వంసం చేస్తున్న ఏనుగుల్ని.. కుంకీలు దారి మళ్లించాయి.. తొలి ఆపరేషన్ విజయవంతం చేసిన అటవీ శాఖ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం మండల పరిధిలోని మొగిలి వద్ద మామిడి తోటలను ధ్వంసం చేస్తున్న అటవీ ఏనుగుల గుంపుని కుంకీలు విజయవంతంగా దారి మళ్లించి అడవిలోకి తరిమికొట్టినట్టు- అటవీ శాఖ అధికారులు తెలిపారు. కృష్ణ, జయంత్, వినాయక అనే కుంకీలు ఆ ఆపరేషన్ లో పాల్గొని అడవి ఏనుగులను పంటల వైపు రాకుండా అడ్డుకుని తిరిగి అడవిలోకి మళ్లించాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు కొనసాగిన ఈ ఆపరేషన్ లో కర్ణాటక నుంచి తీసుకువచ్చిన కృష్ణ అనే కుంకీ ఏనుగు చాలా చురుకుగా పాల్గొన్నట్టు- అటవీ అధికారులు తెలియజేశారు. మొగిలి ప్రాంతంలో 15 రోజులుగా ఏనుగుల సంచారం ఉన్న సమాచారంతో అధికారులు ఈ ఆపరేషన్ చేపట్టారు. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను తీసుకువచ్చిన అనంతరం రెండు నెలల శిక్షణ తర్వాత మొదటి ఆపరేషన్ విజయవంతంగా చేపట్టడం ఆనందాన్నిచ్చింది. ఏనుగుల సంచారంతో ఇబ్బందులు పడుతున్న సరిహద్దు ప్రాంతాల రైతులు, ప్రజలకు ఈ ఆపరేషన్ భరోసా ఇస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏనుగుల గుంపు నుంచి పంటలను, ప్రజల ప్రాణాలు కాపాడే దిశగా ప్రణాళికాబద్ధంగా పని చేస్తుంది అనడానికి కుంకీలతో చేపట్టిన ఆపరేషన్ తొలి అడుగు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న అటవీ అధికారులకు, మావటిలు, కావడిలకు అభినందనలు తెలియజేస్తున్నాను. అలాగే అడిగిన వెంటనే కుంకీ ఏనుగులు రాష్ట్రానికి ఇచ్చి సహకరించిన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకి, ఆ రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేకి మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తదుపరి ఆపరేషన్ పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు- చేస్తున్నారని తెలిపారు.

# కౌశిక్ రెడ్డిపై కేసుల్లో స్టే

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తనపై పలు పోలీసు స్టేషన్లలో నమోదైన కేసులను కొట్టివేయాలని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని పలు పోలీసుస్టేషన్‌లలో కౌశిక్ రెడ్డిపై కేసులు నమోదయ్యాయి. కాంగ్రెస్ నేతలు ఇచ్చిన ఫిర్యాదుతో.. ఒకే ఘటనపై వేర్వేరు పోలీసు స్టేషన్‌లలో కేసులు పెట్టారని కౌశిక్ రెడ్డి న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు. కేసులపై స్టే విధించి, అరెస్టు చేయకుండా ఆదేశాలివ్వాలని మధ్యంతర పిటిషన్ వేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. అన్ని పోలీసు స్టేషన్లలో నమోదైన కేసులపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# స్కూటర్ ఢిక్కీ నుంచి 5లక్షలు చోరీ

## సిసి కెమెరాల్లో చోరీ దృశ్యాలు నమోదు

**నిర్మల్,(క్రైమ్ మిర్రర్):** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో సోమవారం జరిగిన చోరీ దృశ్యాలు అక్కడే ఏర్పాటు- చేసిన సీసీ కెమెరాలో నమోదయ్యాయి. ముథోల్ మండలం ఎండ్ బిడ్ గ్రామానికి చెందిన బొంబోతుల ఆనంద్ అనే వ్యక్తి తన బ్యాంకు ఖాతా నుంచి రూ.5 లక్షల నగదు విత్ డ్రా చేశారు. అనంతరం ఆ నగదును తీసుకుని తన స్కూటీ డిక్కీలో పెట్టారు. ఇంటికి వెళుతూ మార్గమధ్యంలో కుబీర్ చౌరస్తాలోని ఓ రెస్టరంట్ ఎదుట స్కూటీని ఆపి భోజనం చేసేందుకు లోపలికి వెళ్లాడు. కొంత సేపటి తర్వాత వచ్చి చూడగా స్కూటీ- డిక్కీ తెరిచి ఉంది. అందులోని నగదు మాయమైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సీసీ కెమెరాలను పరిశీలించారు. ఓ వ్యక్తి స్కూటీ- డిక్కీ పగులగొట్టి నగదు అపహరిస్తున్న దృశ్యాలు ఆ కెమెరాలో నమోదయ్యాయి.

# ఆదోని మున్సిపల్ హైస్కూల్‌లో నో అడ్మిషన్ బోర్డు

## విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆనందం

**కర్నూలు,(క్రైమ్ మిర్రర్):** కర్నూలు జిల్లా ఆదోనిలోని నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్‌లో నో అడ్మిషన్ బోర్డు పెట్టిన విషయం తెలిసి చాలా ఆనందించానని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. 1,725 మంది విద్యార్థులున్న ఆ స్కూల్‌లో ఈ ఏడాది అన్ని తరగతుల్లో 400 మందికిపైగా కొత్త విద్యార్థులు చేరడం ప్రభుత్వ విద్య పట్ల ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమన్నారు. ఈ మేరకు మంత్రి లోకేశ్ సోషల్‌మీడియాలో పోస్టు పెట్టారు. నో అడ్మిషన్ బోర్డు పెట్టి, అడ్మిషన్స్ అయిపోయాయని తల్లిదండ్రులకు నచ్చచెబుతున్నా.. తమ పిల్లాడు ఒక్కడిని చేర్చుకోండి సార్ అని బతిమాలుతుంటే కాదనలేకపోతున్నామంటు-న్న హెడ్‌మాస్టర్ ఫయాజుద్దీన్, టీ-చర్లు, సిబ్బందికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రతి స్కూల్‌లో ఇలాగే నో అడ్మిషన్ బోర్డులు కనిపించాలి.

# మద్యం మత్తులో ఆర్మీ అధికారి డ్రైవింగ్

## ర్యాష్ డ్రైవింగ్‌తో 30మందికి గాయాలు

**నాగ్‌పూర్,(క్రైమ్ మిర్రర్):** మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో దారుణం చోటు చేసుకుంది. ఓ ఆర్మీ అధికారి మద్యం మత్తులో కారు నడిపి 30 మందిని ఢీకొట్టాడు. హర్ష్‌పాల్ మహదేవ్ అనే ఆర్మీ అధికారి ఆదివారం రాత్రి 8.30 గంటలకు నాగర్ధాన్‌లోని దుర్గా చౌక్ నుంచి హమ్లాపురికి కారు బయలుదేరాడు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న అతని డ్రైవింగ్‌లో కారు నియంత్రణ కోల్పోయి 30 మంది పాదచారులను ఢీకొట్టింది. అనంతరం బోల్తాపడి.. పక్కనే ఉన్న కాలువలో పడిపోయింది. స్థానికులు హర్ష్‌పాల్‌ను కారులో నుంచి బయటకు తీసి నిర్లక్ష్యంగా కారు నడిపినందుకు బాధితుల బంధువులతో కలిసి చితకబాదారు.

# అత్తింటి వేధింపులకు నవవధువు మృతి

## అనుమానాస్పద మృతిగా కేసునమోదు

**విజయవాడ,(క్రైమ్ మిర్రర్):** పెళ్లయిన ఐదు నెలలకే అనుమానాస్పద రీతిలో నవవధువు మృతి చెందింది. ఈ ఘటన కృష్ణా జిల్లా ఉయ్యూరులో చోటుచేసుకుంది. మొవ్వ మండలం కొండవరం గ్రామానికి చెందిన నాగరాజు, శివనందేశరమ్మల కుమార్తె శ్రీవిద్యకు ఏప్రిల్ 23న కంకిపాడు మండలం కుందేరుకు చెందిన అరుణ్‌కుమార్‌తో ఆమెకు వివాహమైంది.




## రూ.1కే సరికొత్త 4జీ ప్లాన్ ప్రకటించిన బీఎస్ఎన్ఎల్.. 30 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 2జీబీ డేటా..!

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (%దీూచీూ%) వినియోగదారుల కోసం అద్భుతమైన ఆఫర్‌ను ప్రకటించింది. భారతదేశ 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వరంగ టెలికాం సంస్థ ప్రత్యేకంగా 'ఫ్రీడమ్ ప్లాన్' పేరుతో కొత్త ఆఫర్‌ను ప్రకటించింది. ఈ ప్లాన్ కింద వినియోగదారులు కేవలం రూపాయికే 30 రోజుల పాటు 4జీ సేవలను పొందే వీలు కల్పిస్తున్నది. అయితే, పరిమిత కాలం మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఇటీవలే బీఎస్ఎన్ఎల్ దేశవ్యాప్తంగా తన స్వదేశీ 4జీ నెట్‌వర్క్‌ను విజయవంతంగా ఇన్‌స్టాల్ చేసింది. ఈ ఫ్రీడమ్ ప్లాన్‌లో భాగంగా వినియోగదారులకు అపరిమిత లోకల్-ఎస్టీడీ కాల్స్, రోజుకు 2జీబీ హైస్పీడ్ డేటా, రోజుకు వంద ఎస్ఎంఎస్‌లు, ఉచితంగా సిమ్ సైతం లభిస్తుంది.

## వాహన రంగానికి టారిఫ్‌లతో కష్టమే



దిల్లీ: భారత ఎగుమతులపై అమెరికా విధించిన 25 శాతం సుంకం దేశీయ వాహన విడిభాగాల పరిశ్రమ, టైర్ల తయారీదార్లను ప్రతికూల పరిస్థితుల్లోకి నెట్టేసే అవకాశం ఉందని రేటింగ్ సంస్థ ఇక్రా వెల్లడించింది. మిగతా ఆసియా దేశాలైన జపాన్, వియత్నాం, ఇండోనేషియాలలో ఎగుమతి సుంకాలు తక్కువగా ఉండటంతో ఆ దేశాలతో పోలిస్తే భారత్‌కు పోటీపరంగా సవాలు ఎదురయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. ఆగస్టు 7 నుంచి మన దేశం నుంచి అమెరికాకు వెళ్లే అన్ని వస్తువులపై టారిఫ్‌లను విధిస్తున్నట్లు యూఎస్ ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. 'భారత వాహన, టైర్ల పరిశ్రమల నుంచి అమెరికాకు ఎగుమతి అవుతున్న వస్తువులపై 25 శాతం సుంకం విధించడం వల్ల ఈ రెండు విభాగాల నుంచి ఎక్కువగా ఎగుమతులు ఉండటంతో ఈ పరిశ్రమలపై భారం పడుతుంద'ని ఇక్రా విశ్లేషించింది. మన దేశం నుంచి అమెరికాకు ఎగుమతి అవుతున్న వాహన విడిభాగాల వాటా 27 శాతంగా ఉంది. టైర్ల ఎగుమతుల వాటా 17 శాతంగా ఉంది. తాజా టారిఫ్‌ల పెంపుతో జపాన్, వియత్నాం, ఇండోనేషియా ఎగుమతులు పెరిగి, భారత్‌పై ప్రభావం పడే అవకాశం ఉందని ఇక్రా వివరించింది. వాహన విడిభాగాల పరిశ్రమ టర్నోవర్ 2024-25లో 80.2 బిలియన్ డాలర్లు (సుమారు రూ.6.73 లక్షల కోట్లు)గా ఉంది. 2023-24తో పోలిస్తే ఇది సుమారు 10 శాతం అధికం. వాహన విడిభాగాల ఎగుమతులు 2024-25లో 8 శాతం పెరిగి 22.9 బి.డాలర్లు (రూ.1,92,346 కోట్లు)గా నమోదయ్యాయి. 2023-24లో ఇవి 21.2 బి.డాలర్లు (రూ.1,75,960 కోట్లు)గా ఉన్నాయి.

## పావెల్ నుంచి అధికారాలను తీసేసుకోండి

### ఫెడరల్ రిజర్వ్ బోర్డుకు ట్రంప్ సూచన

వాషింగ్టన్: అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఛైర్‌పర్సన్ జెరోమ్ పావెల్ కీలక రేట్లను తగ్గించడం లేదని విమర్శిస్తూ.. ఆయన నుంచి అధికారాలను తీసేసుకోవాల్సిందిగా ఫెడరల్ రిజర్వ్ బోర్డు గవర్నర్లకు ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించారు. 'పావెల్ మొండిగా వ్యవహరిస్తున్నారు. ఆయన కీలక రేట్లను తగ్గించకుంటే.. ఫెడ్ ఛైర్‌పర్సన్ అధికారాలను బోర్డు తన చేతిలోకి తీసుసుకోవాలి. తద్వారా అందరికీ ఏమి చేయాలో అది చేయాల'ని ఓ సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేశారు. మరోవైపు నెలవారీగా ఉద్యోగ గణాంకాలను విడుదల చేసే బ్యూరో ఆఫ్ లేబర్ స్టాటిస్టిక్స్ డైరెక్టర్ ఎరికా మెక్‌ఎంటర్‌ఫెర్‌ను ట్రంప్ తొలగించారు. జులైలో నియామకాలు నెమ్మదించాయని, ఇంతకుముందు ప్రకటించిన దానితో పోలిస్తే కూడా మే, జూన్‌లో నియామకాలు బాగా తగ్గాయని ఈ సంస్థ ప్రకటించిన వెంటనే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

# దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు కేంద్రం గుడ్‌న్యూస్..

## 35 రకాల మందుల ధరలు తగ్గిస్తూ నిర్ణయం..!



దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి కేంద్రం భారీ ఊరట కల్పించింది. దేశవ్యాప్తంగా 35 రకాల మందుల ధరలను తగ్గించింది. దేశ ప్రజలకు ప్రజలకు మందులను మరింత అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో, జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థ (%చీశ్రాూ%) ప్రముఖ ఫార్మాస్యూటికల్ కంపెనీలు విక్రయిస్తున్న 35 ఔషధాల రిటైల్ ధరలను తగ్గించింది. ఈ ఒంటినొప్పులు, గుండెసంబంధిత, మధుమేహం, మానసిక వ్యాధుల చికిత్సకు ఉపయోగించే ఔషధాలపై తగ్గింపు వర్తించనున్నది. దాంతో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఊరట కలుగన్నుది. ఈ మేరకు రసాయనాలు-ఎరువుల మంత్రిత్వ శాఖ ఈ ఉత్తర్వులను మేరకు జారీ చేసింది. యేసిలోఫెనాక్, పారాసెటమాల్, ట్రైప్సిన్ కైమోట్రిప్సిన్ ఫిక్స్‌డ్-డోస్ కాంబినేషన్, అమోక్సిసిలిన్-పొటాషియం క్లావ్యులానేట్, అటోర్వాస్టాటిన్, ఎంపాగ్లిఫ్లోజిన్, సిటాగ్లిప్టిన్, మెట్‌ఫార్మిన్ వంటి మందులున్నాయి. డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ విక్రయించే యేసిలోఫెనాక్-పారాసెటమాల్-ట్రైప్సిన్ కైమోట్రిప్సిన్ మాత్ర ధరను రూ.13గా నిర్ణయించింది.క్యాడిలా ఫార్మాస్యూటికల్స్ విక్రయించే అదే ఫార్ములేషన్ ధరను 15.01గా పేర్కొంది. గుండె సంబంధిత వ్యాధులున్న వారు విస్తృతంగా వాడే మెడిసిన్ అయిన అటోర్వాస్టాటిన్ 40 mg o క్లోపిడొగ్రెల్ 75 %ఎ్ర% మాత్రల ధరలను రూ.25.61గా నిర్ణయించింది. చిన్నపిల్లలకు ఉపయోగించే సెఫిక్సిమ్, పారాసెటమాల్ ఓరల్ సస్పెన్షన్స్, విటామిన్ డీ లోపం ఉన్న వారిలో వాడే కోలికాల్సిఫెరాల్ డ్రాప్స్, డైక్లోఫెనాక్ ఇంజెక్షన్ ధర రూ.31.77కి తగ్గించింది. రిటైర్లు, డీలర్లు అందరూ మెడికల్ షాపుల్లో తాజా ధరల జాబితాను స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించింది. ఎక్కువకు ధరకు ఆయా మందులను విక్రయిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించింది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఔషధ ధరల నియంత్రణ ఆర్డినెన్స్ 2013, ఎసెన్షియల్ కమెడిటీస్ యాక్ట్ 1955 ప్రకారం జరిమానాలు విధించనున్నట్లు తెలిపింది. ఆయా మెడిసిన్ల ధరలు మినహాయించామని.. అదనంగా జీఎస్టీని చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంది. ఔషధ తయారీ కంపెనీలు కొత్త ధరల జాబితాను ఇంటిగ్రేటెడ్ ఫార్మాస్యూటికల్ డేటాబేస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో అప్‌డేట్ చేసి.. ఎన్‌పీపీఏ, రాష్ట్రాల డ్రగ్ కంట్రోలర్స్‌కు సమర్పించాలని ఆదేశించింది. తాజా ఆదేశాలతో ఆయా ఔషధాలపై ఇప్పటికే ఉన్న ధరల ఉత్తర్వులు రద్దయినట్లు స్పష్టం చేసింది.

## టీవీఎస్ మోటార్ విక్రయాలు పెరిగాయ్..




చెన్నై: టీవీఎస్ మోటార్ విక్రయాలు 2025 జూలై నెలలో మొత్తం 29 శాతం పెరిగి 4,56,350 యూనిట్లకు చేరుకున్నాయని కంపెనీ తెలిపింది. గతేడాది ఇదే జూలైలో డీలర్లకు 3,39,676 వాహనాలు సరఫరా చేసినట్లు పేర్కొంది. దేశీయంగా(భారత్‌లో) 3,08,720 వాహన అమ్మకాలు నమోదవ్వగా, 2024 జూలైలో విక్రయాలు 2,54,250 యూనిట్లగా ఉన్నాయి. ఇందులో మోటార్‌సైకిల్ విభాగ విక్రయాల వృద్ధి 25 శాతంగా ఉంది. గతేడాది జూలైలో 1,61,074 యూనిట్లుగా ఉండగా, 2025 జూలైలో 2,01,494 యూనిట్లకు చేరాయి. ఇదే జూలైలో మొత్తం 198,265 స్కూటర్లు అమ్ముడయ్యాయి. గతేడాది జూలైలో విక్రయించిన 1,39,995 యూనిట్లతో పోలిస్తే ఇవి 42% అధికంగా ఉన్నాయి. ఎలక్ట్రానిక్ వాహన(ఈవీ) విభాగం అమ్మకాల వృద్ధి 10 శాతంగా ఉంది. మొత్తం 21,442 యూనిట్ల నుంచి 23,605 యూనిట్లకు చేరింది. జూలైలో మొత్తం 1,42,629 యూనిట్లు ఎగుమతి కాగా, గతేడాది ఇదే నెలలో 97,589 యూనిట్లు విదేశాలకు తరలించారు.




### ఏడబ్ల్యూఎస్ కొత్త సాఫ్ట్‌వేర్

## డెవలప్‌మెంట్ మోడల్

బెంగళూరు: అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్) కొత్తగా ఏఐ డ్రివెన్ డెవలప్‌మెంట్ లైఫ్‌సైకిల్ (ఏఐ-డీఎల్‌సీ) మోడల్‌ను ఆవిష్కరించింది. కైరో, అమెజాన్ క్యూ డెవలపర్‌లాంటి టూల్స్‌ను ఉపయోగించి, కృత్రిమ మేథ (ఏఐ)తో సాఫ్ట్‌వేర్‌ను రూపొందించేందుకు ఇది ఉపయోగపడుతుంది. దీనితో మానవ పర్యవేక్షణలో కోడింగ్, టెస్టింగ్‌లాంటి పనులను ఆటోమేట్ చేయడం ద్వారా సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేసే వ్యవధిని నెలల నుంచి రోజుల స్థాయిలోకి కుదించవచ్చని సంస్థ తెలిపింది. అలాగే మెరుగైన ఏఐ విధానాలను షేర్ చేసుకునేందుకు ఏఐ-నేటివ్ బిల్డర్స్ కమ్యూనిటీని కూడా ప్రవేశపెట్టినట్లు వివరించింది. అటు ఏడబ్ల్యూఎస్ స్కిల్ బిల్డర్ ద్వారా అంతర్జాతీయంగా 27 లక్షల మంది విద్యార్థులకు, ఉచితంగా ఏఐ ట్రైనింగ్ యాక్సెస్ అందిస్తున్నట్లు ఏడబ్ల్యూఎస్ తెలిపింది. జనరేటివ్ ఏఐని ఉపయోగించి వాస్తవ ప్రపంచపు సవాళ్లను పరిష్కరించే డెవలపర్లకు 2 మిలియన్ డాలర్ల విలువ చేసే క్రెడిట్స్‌ను ఇచ్చేలా ఏడబ్ల్యూఎస్ ఏఐ లీగ్‌ను కూడా ప్రకటించింది.

# రూ.32,000 కోట్ల పెట్టుబడి.. 14,500 కొత్త పడకలు

## కార్పొరేట్ ఆసుపత్రుల విస్తరణ బాట

హైదరాబాద్: కార్పొరేట్ ఆసుపత్రులు విస్తరణ బాటలో సాగుతున్నాయి. ప్రస్తుత, వచ్చే ఆర్థిక సంవత్సరాల్లో కొత్తగా 14,500 పడకలు సమకూర్చుకోనున్నాయి. కొత్త ఆసుపత్రుల ఏర్పాటు, యంత్ర పరికరాల కొనుగోలు, ఇతర అవసరాల కోసం మొత్తం మీద ఇవి రూ.32,000 కోట్లు పెట్టుబడి పెట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. రేటింగ్ సేవల సంస్థ ఇక్రా తాజా నివేదికలో ఈ అంశాలు వెల్లడించింది. 'ఈ ఆర్థిక సంవత్సరంలో కార్పొరేట్ ఆసుపత్రుల్లో పడకల వినియోగం (ఆక్యుపెన్సీ) 62-64 శాతంగా ఉండొచ్చు. ఒక్కో పడక మీద లభించే ఆదాయాల్లో 6-8% వృద్ధి నమోదయ్యే అవకాశం ఉంది. ఆపరేటింగ్ లాభాల శాతం 22-24% కావచ్చ'ని పేర్కొంది. స్టాక్ మార్కెట్లో నమోదైన 11 కార్పొరేట్ ఆసుపత్రులు, స్టాక్‌మార్కెట్లో నమోదు కాని 2 అతి పెద్ద ఆసుపత్రుల కార్యకలాపాలు, విస్తరణ ప్రణాళికలను విశ్లేషించి, రూపొందించిన నివేదిక ప్రకారం..



**కలిసొస్తున్న అంశాలివీ..**

కార్పొరేట్ ఆసుపత్రుల రంగం ఆదాయాల్లో వృద్ధికి ఎన్నో అంశాలు వీలుకల్పిస్తున్నాయి. ఆరోగ్య బీమా సదుపాయాలు విస్తరిస్తున్నాయి. జనాభా పెరుగుతుండగా, జీవనశైలి వ్యాధుల వ్యాప్తి అధికమవుతోంది. ప్రజల ఆదాయాలతో పాటు వ్యాధులపై అవగాహన పెరుగుతున్నందున ఎక్కువ మంది చికిత్సల కోసం కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. ముందస్తుగా ఆరోగ్య పరీక్షలు(ప్రివెంటివ్ హెల్త్ చెకప్) చేయించుకునే వారి సంఖ్య కూడా అధికంగానే ఉంటోంది. ఈ అంశాల వల్ల వైద్య సేవలకు అధిక గిరాకీ లభిస్తోంది.

**రెండో అంచె నగరాలకూ..**

పెరుగుతున్న గిరాకీకి అనుగుణంగా కార్పొరేట్ ఆసుపత్రులు వైద్య పడకల సంఖ్యను పెంచుకుంటున్నాయి. కొత్త ఆసుపత్రులను పెద్దఎత్తున ఏర్పాటు చేస్తున్నాయి. పెద్ద నగరాలకే పరిమితం కాకుండా రెండో నగరాలైన ఒంగోలు, నాగ్‌పుర్, లఖ్‌నవూ, కోయం బత్తూరుల్లోనూ ఆసుపత్రులను కార్పొరేట్ సంస్థలు ఏర్పాటు చేస్తున్నాయి. పెద్ద సంస్థలు అయితే, ఆయా ప్రాంతాల్లో ఇప్పటికే ఉన్న చిన్న ఆసుపత్రులను కొనుగోలు చేస్తూ.. తమ అజమాయిషీలోని పడకల సంఖ్యను ఎంతో వేగంగా పెంచుకుంటున్నాయి. వరంగల్‌లోని ప్రశాంతి హాస్పిటల్‌ను ఇటీవల హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్స్ కొనుగోలు చేయడం దీనికి తాజా ఉదాహరణ. తద్వారా కార్పొరేట్ ఆసుపత్రులు తమ ఆదాయాలను పెంచుకుంటున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఈ సంస్థల ఆర్ఓసీఈ (మూలధనంపై ప్రతిఫలం) 13-16% ఉంటుందని ఇక్రా అంచనా వేసింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.